



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

తిరుమలలో గంజాయి వార్త షాక్‌కు గురి చేసింది. రాష్ట్రంలో గంజాయి భూతం రోజురోజుకు విస్తరిస్తుంది అనడానికి ఇదో సాక్ష్యం. పరమ పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇలాంటి పరిస్థితి అత్యంత ఆవేదన కలిగిస్తుంది. భక్తుల మనోభావాల విషయంలో ప్రభుత్వం బాధ్యతగా స్పందించాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## అంతరాత్మ ప్రబోధానికి విలువ కడతారా?



**వైసీపీలో వ్యతిరేకత టిడిపికి ఆపాదించే ప్రయత్నం**

**ఎమ్మెల్యే కోటా ఎన్నికలో టిడిపి బలం టిడిపికే**

**చంద్రబాబు ఓకే అంటే వైసీపీ ఖాళీ!**

వైసీపీ నాయకత్వం తమ పార్టీలోని అంతర్గత విభేదాలను టిడిపికి ఆపాదించే ప్రయత్నం చేస్తోంది. తమ అధినాయకుని నిరంకుశ వైఖరి, ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలు నచ్చక కొంతమంది సభ్యులు వైసీపీ నాయకత్వంపైనే తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఇటీవల జరిగిన శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలలో ప్రజాతీర్పు కొంతమంది అధికార పార్టీ సభ్యులను సైతం ఆలోచనలో పడవేసింది. ఫలితంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో నలుగురు సభ్యులు అంతరాత్మ ప్రబోధానుసారం ఓటు వేశారు. వాస్తవానికి శాసనసభ గెజిట్ ప్రకారం తెలుగుదేశం పార్టీకి 23 మంది సభ్యుల బలం వుంది. ఎమ్మెల్యే కోటా ఎన్నికలో టిడిపికి 23 మంది సభ్యులు ఓటు వేశారు. ఓటింగ్ రహస్య పద్ధతిలో జరిగినందున ఎవరికీ ఎవరు ఓటు వేశారనే విషయం బహిర్గతం అయ్యే అవకాశం లేదు. అయినప్పటికీ వైసీపీకి చెందిన నలుగురు సభ్యులు టిడిపికి ఓటు వేసారనే నెపంతో ఆ పార్టీ నాయకత్వం వారిని సస్పెండ్ చేసింది. అది పూర్తిగా వైసీపీ అంతర్గత వ్యవహారం. అయినప్పటికీ ఆ పార్టీ నాయకులు తమ అసమర్ధతను కప్పి పుచ్చుకునేందుకు యధావిధిగా నే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మీద బురద చల్లనారంభించారు. తమ పార్టీ సభ్యులను చంద్రబాబు ప్రలోభ పెట్టారు అంటూ గగ్గోలు పెట్టసాగారు. వైసీపీ అధినేత పట్ల ఆ పార్టీలో అంతర్గతంగా రాజుకుంటున్న అసంతృప్తిని టిడిపికి అంటగట్టడం ఆపార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం. రహస్య ఓటింగ్‌లో ప్రత్యేకించి నలుగురు సభ్యులు టిడిపికి ఓటు వేశారని ఏ ఆధారంతో చెప్పగలరు. టిడిపి తరపున గెలుపొందిన మొత్తం 23 మంది సభ్యులు పార్టీ ఇచ్చిన విప్‌ను గౌరవించి టిడిపి అభ్యర్థికి ఓటు వేశారని

IVలో

## బటన్... రివర్స్ బటన్‌లతో ప్రజాధనం లూటీ

- జగన్‌పై నారా లోకేష్ ధ్వజం

- ప్రపంచానికి సేవాభావం నేర్పిన పుట్టపర్తి
- జగన్ అమూల్ బేబీ
- బీ రెడీ జగన్ అంటూ హెచ్చరిక
- నేరస్థులకు వున్న విలువ విద్యార్థులు, యువతకు లేదా?

జగన్ రివర్స్ బటన్‌తో ప్రజల సొమ్ము దోపిడీ చేస్తున్నారని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. సంక్షేమ కార్యక్రమాల బటన్ పేరుతో 10 రూపాయలు ఇచ్చి, పక్కనే వున్న రివర్స్ బటన్ తో రూ. 100 లాగేసుకుంటున్నాడని విమర్శించారు. యువగళం పాదయాత్ర లో భాగంగా శనివారం పుట్టపర్తి నియోజకవర్గం రెయిన్ బో ఒడిసి వద్ద జరిగిన బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించారు. లవ్ ఆల్ సర్వ్ ఆల్ అంటూ ప్రపంచానికి సేవాభావం నేర్పిన భగవాన్ సత్యసాయి జన్మించిన నేల పుట్టపర్తి అని లోకేష్ పేర్కొన్నారు. ప్రతి పేదవాడి చిరునవ్వులో సత్య సాయి కనిపిస్తారన్నారు. స్టూడెంట్ లీడర్ గా ఎదిగిన మన చంద్రన్న ముందు టెన్త్ ఫెయిల్ జగన్ కుప్పిగంతులు వేశాడని విమర్శించారు. చంద్రబాబు రాజకీయం ముందు నువ్వెంత జగన్? అమూల్ బేబి అని వ్యాఖ్యానించారు. జనం జగన్‌ని నమ్మడం లేదు. కన్న తల్లి జగన్ ని నమ్మడం లేదు. తోడపుట్టిన చెల్లి జగన్‌ని నమ్మడం లేదు అని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు జగన్ ని నమ్మడం లేదు. ఆఖరికి పార్టీ ఎమ్మెల్యేలు కూడా జగన్ ని నమ్మడం లేదన్నారు. సింహం సింగిల్ గా వస్తుంది అన్నాడు. నా వెంట్రుక కూడా పీకలేరు అన్నాడు. ఇప్పుడు తాడేపల్లి ప్యాలస్ లో కుర్చొని టీవీలు పగలుగొడుతున్నాడు అని ఎద్దేవా చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనం జగన్ కి గుండు



కొట్టించి రోడ్డు మీద నిలబెట్టారన్నారు. నాలుగేళ్లుగా ప్రజల్ని ఇబ్బంది పెట్టావ్. మా కార్యకర్తల్ని ఇబ్బంది పెట్టావ్, మా నాయకుల్ని ఇబ్బంది పెట్టావ్. మేము ఏది దాచుకోము అట్టుకు అట్టున్నర పెడతాం బీ రెడీ జగన్ అని హెచ్చరించారు. జగన్ నీకు భయాన్ని

III,IVలో




## అన్నీ అబద్ధపు లెక్కలే: యనమల

2021-22 కాగ్ నివేదిక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత భయానకంగా ఉందో ఎత్తి చూపిందని, ప్రభుత్వ ఆదాయ-వ్యయాలు, అప్పులు, అభివృద్ధిపై వైసీపీ ప్రభుత్వం చెబుతున్న లెక్కలన్నీ అసత్యాలు, అర్థ సత్యాలేనన్న విషయం కాగ్ నివేదిక ద్వారా స్పష్టమైందనీ శాసనసభలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. మూలధన వ్యయం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో సగటున 14.41% ఉండగా,

- ★ రాబడులు పెరిగినా సంక్షేమం సున్నా
- ★ మూలధన వ్యయం 9 శాతం మాత్రమే

రాష్ట్రంలో మాత్రం 9.21%కి పడిపోవడం జగన్‌రెడ్డి విధ్వంసక విధానాలకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు అటకెక్కాయి. జీయస్‌డీపీలో రాష్ట్ర అప్పుల శాతం 20%కి మించకూడదని కేంద్ర ఎఫ్ఆర్‌బీయం చెబుతుంటే రాష్ట్ర అప్పులు మాత్రం 40%కి



మించాయన్నారు. ఏ ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తోంది? రాష్ట్రానికి ఉన్న పరిమితి ఎంత? 4 ఏళ్లలో చేసిన అప్పులు ఎంత? తీసుకున్న అప్పుల్లో తిరిగి రుణ వాయిదాలకు.

IVలో

చైతన్యరథం

# యువగళం-జనవాణి 50వ రోజు

## 25-03-2023

### రామయ్యపేట, పుట్టపర్తి అసెంబ్లీ నియోజకవర్గం (శ్రీ సత్యసాయి జిల్లా).

### కరెంటుబిల్లు కట్టలేని దద్దమ్మ ముఖ్యమంత్రి లక్షల కోట్ల పరిశ్రమలు తెస్తారా?

ఈ రోజు ఒనుకువారిపల్లి విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభించాను. ఎంబి క్రాస్ వద్ద సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికులు నన్ను కలిసి సమస్యలు విన్నవించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో లక్షలాది ప్రజల దాహార్తిని తీర్చేందుకు 1995లో భారీగా సొంత నిధులు ఖర్చుచేసి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా తాగునీటి పథకాన్ని ఏర్పాటుచేశారు. కలెక్టర్ నేతృత్వాన సత్యసాయి వాటర్ బోర్డును ఏర్పాటుచేసి, దీని నిర్వహణ బాధ్యతను ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించారు. గత పాతికేళ్లుగా నిరాటంకంగా ప్రజల దాహార్తిని తీరుస్తున్న ఈ పథకంలో 572మంది కార్మికులు సేవలందిస్తున్నారు. గత ఏడాది జూన్ నుంచి ఈ పథకం నిర్వహణకు ప్రభుత్వం నిధులను విడుదల చేయకపోవడంతో నిర్వహణ బాధ్యతల నుంచి ఎల్ అండ్ టీ సంస్థ తప్పుకుంది. దీంతో ఇప్పటికే 70 మారుమూల గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. కరువుప్రాంతంలో దాహార్తిని తీర్చేందుకు భగవాన్ సత్యసాయి వందలకోట్లతో తాగునీటి పథకాన్ని నిర్మిస్తే.. కేవలం విద్యుత్ బిల్లులు, కార్మికులకు జీతాలు చెల్లించలేక ప్రాజెక్టునే మూసివేసే పరిస్థితికి తెచ్చారు జగన్మోహన్ రెడ్డి. ఇలాంటి చేతగాని ముఖ్యమంత్రిని చూసి పారిశ్రామికవేత్తలు ఏవిధంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెడతారు?

పాదయాత్ర దారిలో గాజులకుంటపల్లికి చెందిన బ్రహ్మాచారి నన్ను కలిసి తమ బాధలు చెప్పుకున్నారు. 20 రోజుల క్రితం జలసిరి పథకంలో ఆయన భార్య పేరిట బోరు మంజూరైంది. బోరు వేయించుకునేందుకు సిద్ధం కాగా, వారికి మంజూరైన బోరును వైసీపీ నేతలు తమ పేరు మీదకు మార్చుకున్నారు. అదేమని అడిగితే తమపై ఒత్తిడి తెచ్చారని సచివాలయ ఉద్యోగి నిస్సహాయత వ్యక్తంచేశాడు. ఎకరాన్నర పొలంలో మామిడి చెట్లు నాటిన ఆ రైతన్న పక్కపొలం వాళ్ల దగ్గర నీళ్లు కొని చెట్లను బతికించుకునేందుకు నానా అగచాట్లు పడుతున్నాడు. ఇంతటి అన్యాయమైన ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదని బ్రహ్మాచారి ఆవేదన చెందాడు. టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పథకాలకు జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్లు వేసుకుంటుంటే... వైసిపి నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ఏకంగా లబ్ధిదారులనే మార్చేస్తున్నారు. సిఫారసులకు తావులేకుండా బటన్ నొక్కుతూ శాచ్యురేషన్ పద్ధతిలో పథకాలు అందిస్తున్నామని చెబుతున్న ముఖ్యమంత్రి బక్కరైతు బ్రహ్మాచారికి ఏం సమాధానం చెబుతారు?

భోజన విరామ సమయంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అవినీతి బాగోతాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్నాను. పుట్టపర్తిలో ఓ బిల్డర్ ను బెదిరించి కోటిన్నర రూపాయలు వసూలు చేశాడు. ఓడీసీ మండలంలో టీచర్లంతా కలిసి ఏర్పాటు చేసుకున్న లేఅవుట్ అనుమతులకోసం కోటి రూపాయలు తీసుకున్నారు. కొత్తచెరువు వద్ద ఓ లేఅవుట్ కు దారికోసం నిర్మించిన బ్రిడ్జి అనుమతికి కూడా మరో రూ.75 లక్షలు వసూలు చేశాడు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎవరు లేఅవుట్ వేసినా ఎమ్మెల్యే గారికి కప్పం కట్టాల్సిందే. ఆయనకు కప్పం కడితే ప్రభుత్వ అనుమతులేమి అవసరం లేదు. చిత్రావతి నదినుంచి ప్రతిరోజూ వందలాది టిప్పర్లలో ఇసుకను పొరుగున ఉన్న కర్నాటకకు తరలిస్తూ... అదే లారీల్లో అక్కడ నుంచి నకిలీ మద్యం, డీజిల్ ను దిగుమతి చేసుకుంటూ కోట్లు సంపాదిస్తున్నారు. పుట్టపర్తిని జిల్లా కేంద్రం చేస్తారని ముందుగానే తెలుసుకున్న దుద్దుకుంట, ఆయన సహచర ఎమ్మెల్యేలు టౌన్ చుట్టుపక్కల అతి తక్కువ ధరకు వందల ఎకరాలు కొనుగోలు చేసి పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారు. ఈ అరాచకపాలనను అంతమొందించడం కోసమే నేను పాదయాత్రకు శ్రీకారం చుట్టాను. ప్రజలంతా చైతన్యవంతులై యువగళానికి సంఘీభావంగా నాతో గొంతు కలపండి.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన దూరం 636.1 కి.మీ.

ఈరోజు నడిచిన దూరం 11.1 కి.మీ.

51వరోజు (26-3-2023) వివరాలు:

8.00: రామయ్యపేట విడిది కేంద్రం నుంచి పాదయాత్ర ప్రారంభం.

8.30: రామయ్యపేటలో మహిళా ప్రముఖులతో సమావేశం.

10.40: అల్లపల్లిలో ఆటోవర్కర్లతో భేటీ.

11.20: గొనిపల్లిలో ఎస్సీ సామాజికవర్గీయులతో సమావేశం.

12.15: పగడాలవారిపల్లిలో బిసి సామాజికవర్గీయులతో ముఖాముఖి.

1.15: పగడాలవారిపల్లిలో భోజన విరామం.

2.30: భోజన విరామస్థలంలో యువతతో ముఖాముఖి.

సాయంత్రం

4.00: యువగళం పాదయాత్ర పెనుగొండ నియోజకవర్గంలోకి ప్రవేశం.

5.00: గొనివారిపల్లి (గోరంట్ల మండలం)లో స్థానికులతో మాటామంతీ.


5.35: కొరెవాండ్లపల్లిలో స్థానికులతో సమావేశం.

6.30: కొండాపురం పంచాయితీ రెడ్డిచెరువుకట్ట విడిది కేంద్రంలో బస.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజూ ఈ క్రింది ఈ మెయిల్ ఐడీకి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com









## చేపా..చేపా..ఎందుకు షాప్ తీయలేదు..

చేపా, చేపా ఎందుకు ఎండలేదు అని అడిగితే గడ్డిమేటు అడ్డొచ్చింది అందట. అట్టా ఉంది మన జగన్ రెడ్డి చేపల బజార్ల తీరు. చేపల దుకాణం ఎందుకు తీయలేదంటే, సవాలక్ష కారణాలు. బులుగు రంగులు వేయడంలో ఉన్న శ్రద్ధ ఫిష్ ఆంధ్ర దుకాణాల నిర్వహణలో ఉంటే బాగుండేది. ఓబులదేవచెరువులో క్లోజ్ అయిన ఫిష్ ఆంధ్ర ముందు ఈ సెల్ఫీ దిగాను. గతంలో చిత్తూరుజిల్లాలో ఫిష్ ఆంధ్ర మూతపై ఓ సెల్ఫీతో ప్రశ్నించాను. మౌనం అర్ధాంగీకారం అనుకోవచ్చా? ఫిష్ ఆంధ్ర శాశ్వతంగా ఫినిష్ అయినట్టేనా?



చైతన్యరథం

# పుట్టపర్తి నియోజకవర్గంలో యువగళానికి అపూర్వ స్పందన

**అడుగడుగునా యువనేతకు ఆత్మీయ స్వాగతం - రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అరాచకపాలన**



అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 50వరోజు పుట్టపర్తి నియోజకవర్గంలో ఉత్సాహంగా ముందుకు సాగింది. యువనేత పాదయాత్రకు దారిపొడవునా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఎదురేగి స్వాగతం పలుకుతూ తమ సమస్యలను విన్నవిస్తున్నారు. ఓడీసీలో పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు పెద్దఎత్తున ప్రజలు, కార్యకర్తలు తరలివచ్చారు. మహిళలు అడుగడుగునా హారతులు ఇస్తూ నీరాజనాలు పలికారు. తనను చూసేందుకు వచ్చిన వారందరిని యువనేత ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగుతూ ముందుకుసాగారు. ఒడిసిలో ముస్లింలు యువనేతకు సమస్యలు చెప్పుకున్నారు. చిరువ్యాపారులు విద్యుత్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని వాపోయారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ... రాష్ట్రంలో కటింగ్, ఫిటింగ్ ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే అన్నివర్గాల సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇస్తూ ముందుకు సాగారు. యువగళం పాదయాత్ర 50వ రోజు ఒనుకువారిపల్లి విడిదికేంద్రం నుండి ప్రారంభమైంది. దారిపొడవునా రైతులు, మహిళలు, లారీ కార్మికులు, వాటర్ వర్క్స్ కార్మికులు లోకేష్ ను కలిసి వారి సమస్యలు చెప్పుకున్నారు. ఓడీసీలో అంబేద్కర్ సెంటర్ వద్ద ముస్లింలు కలసి తమ ఇబ్బందులు లోకేష్‌కు చెప్పుకున్నారు. శ్రీ విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు లోకేష్ ను చూసేందుకు ఎగబడ్డారు. వారితో లోకేష్ సరదాగా మాట్లాడి బాగా చదువుకుని మంచి ఉద్యోగాలు సంపాదించాలని యువనేత ఆశీర్వదించారు. ఎంబీ క్రాస్ వద్ద సత్యసాయి ట్రస్టులో పనిచేసే కార్మికులతో మాట్లాడారు. అక్కడి నుండి రామయ్యపేట విడిది కేంద్రానికి చేరుకున్నారు.

**యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:**

**బోరు మంజూరు చేసి పేరు మార్చుకున్నారు**

**- బ్రహ్మచారి, గాజులకుంటపల్లి, పుట్టపర్తి మండలం**

20 రోజుల క్రితం జలసిరి పథకంలో నా భార్య పేరుపై బోరు మంజూరు అయింది. బోరు వేయించుకునేందుకు సిద్ధమవగా.. నాకు మంజూరైన బోరును వైసీపీ నేతలు మరొకరి పేరు మీదకు మార్చుకున్నారు. సచివాలయానికి వెళ్లి అడిగితే తమపై ఒత్తిడి తెచ్చి మార్చారని సచివాలయ ఉద్యోగి నిస్సహాయత వ్యక్తంచేశాడు. ఎకరాన్నర పొలంలో మామిడి చెట్లు నాటాను. నా పక్కపొలం వాళ్ల దగ్గర నీళ్లు కొని చెట్లు తడుపుతున్నా. గతంలో ఏ ప్రభుత్వంలోనూ రైతులకు ఇటువంటి అన్యాయం జరగలేదు.

**జగన్ మాట ఇచ్చి మోసగించారు!**

**-షేక్.ఫర్హాన్, ఓడీసీ**

ముస్లింలకు ఇస్లామిక్ బ్యాంక్ పెట్టి రుణాలిస్తామంటే మా ముస్లిం మహిళలు జగన్ కు ఓట్లేశారు. జగన్ మమ్మల్ని మోసం చేశారు. మాకు రాజకీయాలు అవసరం లేదు. మా సమస్యలు తీర్చేవారికే ఓట్లేస్తాం. దుల్హన్ పథకానికి అన్ని కండీషన్లు పెడితే మేము ఎలా ఉపయోగించుకోవాలి. అసలు ఒక్కరైనా పథకం



తీసుకుంటారా.? కనీసం టీడీపీ ప్రభుత్వం వచ్చాకైనా కండీషన్లు తొలగించి, దుల్హన్ పథకాన్ని అమలు చేయాలి. హాజ్ యాత్రకు వెళ్లాలంటే లక్షలు ఖర్చు చేయాల్సి వస్తోంది.

**యువనేత లోకేష్ ను కలిసిన లారీడ్రైవర్లు, క్లీనర్ల సంఘం ప్రతినిధులు**

పుట్టపర్తి నియోజకవర్గం ఇనగలూరులో తెలుగు రాష్ట్ర భారీవాహనాల డ్రైవర్లు, క్లీనర్ల సంఘం ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. ట్రిప్



షీట్ విధానాన్ని దేశం మొత్తం కంప్యూటీకరించాలి. సరుకు రవాణా ఎక్కడినుంచి ఎక్కడకు అనే విషయాన్ని అందులో పొందుపర్చాలి. డ్రైవర్ లైసెన్సు నంబర్, క్లీనర్ గుర్తింపుకార్డు ప్రతి ట్రిప్ షీట్ లో నమోదుచేయాలి. కిరాయిలో 1శాతం డ్రైవర్లు, క్లీనర్ల సంక్షేమ నిధికి ట్రాన్స్ పోర్టు కంపెనీ లేదా యజమాని ఆన్లైన్ లోనే చెల్లించే



విధానాన్ని తీసుకురావాలి. ప్రభుత్వం డీజిల్ అమ్మకాలపై ప్రతిలీటరుకు 50పైసలు డ్రైవర్లు, క్లీనర్ల సంక్షేమనిధికి జమచేయాలి. భారీవాహనాల అమ్మకాలపై 1శాతం పన్నును డ్రైవర్లు, క్లీనర్ల సంక్షేమానికి కేటాయించాలి. సంక్షేమనిధి ద్వారా డ్రైవర్లు, క్లీనర్లకు రిటైర్ మెంట్ నాటికి పిఎఫ్, పెన్షన్ సౌకర్యం కల్పించాలి. ఒకవేళ విధినిర్వహణలో లేదా అకస్మాత్తుగా డ్రైవర్, క్లీనర్



మరణిస్తే వారి కుటుంబసభ్యులకు పెన్షన్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. భారీవాహనాలు ప్రమాదానికి గురైనపుడు అంగవైకల్యం సంభవిస్తే రూ.5లక్షలు, మరణిస్తే రూ.20లక్షలు ప్రమాద బీమా చెల్లించాలి. ఇందుకు సంబంధించిన ఇన్సూరెన్స్ ప్రీమియం సంబంధిత వాహనాల ఇన్సూరెన్స్ ప్రీమియంతోనే కలిపి ఉండేలా చర్యలు తీసుకోవాలి.

**యువనేత నారా లోకేష్ స్పందిస్తూ....**



రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్ర వహించే రవాణా రంగాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా పెట్రోలు, డీజిల్ ధరలు పెంచేయడంతోపాటు పన్నులను కూడా భారీగా పెంచేశారు. పన్నులమీద పన్నులు పెంచేయడంతో చాలా ప్రాంతాల్లో ఓనర్లు వాహనాలను అమ్మేసి డ్రైవర్లుగా మారే పరిస్థితి నెలకొంది. టిడిపి అధికారంలోకి వచ్చాక పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించేందుకు చర్యలు చేపడతాం. డ్రైవర్లు, క్లీనర్ల సంక్షేమానికి ప్రత్యేక సంక్షేమనిధిని ఏర్పాటుచేసి చంద్రన్న బీమా తరహాలో బీమా సౌకర్యం కల్పిస్తాం. రవాణారంగాన్ని తిరిగి బతికించేందుకు తెలుగుదేశం పార్టీ అధికరంలోకి వచ్చాక అన్ని చర్యలు తీసుకుంటాం.

**లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించిన రైతులు**

పుట్టపర్తి నియోజకవర్గం గాజుకుంటపల్లిలో రైతులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి ఉండగా రైతులకు రుణమాఫీ, రైతురథం, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ జలసిరి, సబ్సిడీపై ఎరువులు, పురుగుమందులు అందించేవారు. అకాలవర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ, పరిహారం, సున్నా వడ్డీ వంటివాటితో రైతులను ఆనాడు ఆదుకున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు సంక్షేమానికి గత ప్రభుత్వం అమలుచేసిన పథకాలన్నీ నిలిపివేసి తీరని అన్యాయం చేశారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదు, రైతు భరోసా కేంద్రాలు ఏవిధంగానూ ఉపయోగపడటం లేదు. ప్రభుత్వం సేకరించిన ధాన్యానికి సరిగా డబ్బు చెల్లించడం లేదు. మోటార్లకు మీటర్లు బిగించేందుకు సంతకాలు చేయాలని వత్తిడితెస్తూ మా మెడకు ఉరితాడు బిగించే ప్రయత్నం చేస్తున్నారు. పంటలకు ఇన్సూరెన్స్, ఇన్ పుట్ సబ్సిడీ కేవలం 20శాతం మందికి మాత్రమే ఇస్తున్నారు. గతంలో హంద్రీనీవా కాల్వల ద్వారా నియోకవర్గంలో 30శాతం చెరువులు నింపారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక సబ్సిడీపై డ్రిప్ పరికరాలు, స్ప్రింకర్లు ఇవ్వడం లేదు. అన్నివిధాలా మమ్మల్ని నట్టేట ముంచారు.

**యువనేత నారా లోకేష్ స్పందిస్తూ...**

రాష్ట్రంలో 70శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయరంగాన్ని ముఖ్యమంత్రి జగన్ వెన్నువిరిచారు. ముఖ్యంగా రాయలసీమ రైతాంగానికి గతంలో 90శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందించగా, ప్రస్తుత ప్రభుత్వం ఆ సబ్సిడీని పూర్తిగా రద్దుచేసింది. రైతుల గిట్టుబాటు ధర కోసం రూ.3,500 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేస్తానని చెప్పిన సిఎం... నాలుగేళ్లయినా ఇందుకోసం ఒక్కరూపాయి ఖర్చుచేసిన పాపాన పోలేదు. జగన్మోహన్ రెడ్డి అంటేనే మోసం, దగా, వంచనకు ప్రతిరూపం. మరోమారు ఆయన మాయలోపడి మోసపోవద్దు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రైతులు పండించే అన్నిరకాల పంటలకు గిట్టుబాటు ధర అందించేందుకు చర్యలు తీసుకుంటాం. రైతుల సంక్షేమం కోసం గతంలో అమలుచేసిన పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తాం.



# పుట్టపర్తి నియోజకవర్గంలో యువగళానికి అపూర్వ స్పందన

**లోకేష్ ను కలిసిన మైదాన ప్రాంత గిరిజనులు**

పుట్టపర్తి నియోజకవర్గం ఓబుల దేవరచెరువులో మైదాన ప్రాంత గిరిజనులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. రాష్ట్రంలో 60శాతం మంది గిరిజనులు మైదాన ప్రాంతంలో నివసిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఎస్టీలకు కేటాయించిన 1 పార్లమెంటు, 7 అసెంబ్లీ స్థానాలు ఏజన్సీ ప్రాంతాల్లోనే ఉన్నాయి. మైదాన ప్రాంతాల్లో ఒక్క అసెంబ్లీ, పార్లమెంటు స్థానం కూడా లేదు. దీనివల్ల మైదాన ప్రాంతంలోని గిరిజనుల సమస్యలను చట్టసభల్లో చర్చించే అవకాశం లేకుండా పోయింది. ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో నివసించే గిరిజనులు (సుగాలీలు, ఎరుకల, యానాది) అత్యంత దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఎక్కువమంది గిరిజనులు కేరళ, ముంబయ్, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాలకు వలసవెళ్లి జీవనం సాగిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాద వశాత్తు చనిపోతే కనీసం శవాన్ని కూడా తెచ్చుకోలేని దుర్భరస్థితిలో గిరిజనులు ఉన్నారు.





2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మైదాన ప్రాంతం నుంచి ఒకరికి అవకాశం కల్పించాలి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గిరిజన బిడ్డలు చదువుకోవడానికి సిబిఎస్ఇ సిలబస్ తో పాఠశాలను, పాలిటెక్నిక్, గురుకుల పాఠశాలను ఏర్పాటుచేయాలి. వ్యవసాయరంగంలో అమలుచేసే పథకాల్లో గిరిజనులకు ప్రత్యేక రిజర్వేషన్ కేటాయించాలి. గిరిజనుల్లో ఉన్న అన్ని తెగల భాష, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడటానికి ప్రత్యేక వ్యవస్థను తీసుకురావాలి.

**యువనేత లోకేష్ స్పందిస్తూ...**

రాష్ట్రంలో మొట్టమొదటిగా ఐటిడిఎలు ఏర్పాటుచేసి గిరిజనుల సంక్షేమానికి పెద్దఎత్తున కార్యక్రమాలు అమలుచేసిన ఘనత అన్న ఎన్టీఆర్ కే దక్కుతుంది. జగన్ అధికారంలోకి వచ్చాక గిరిజనుల సంక్షేమానికి ఉద్దేశించిన వేలకోట్ల సబ్ ప్లాన్ నిధులను ఇతర పథకాలకు మళ్లించి ద్రోహం చేశారు. మైదాన ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కారానికి కృషిచేస్తాం. మైదాన ప్రాంతంలో గిరిజనుల జనాభాను పరిశీలించి ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటుచేస్తాం. గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు కృషిచేస్తాం. రాబోయే ఎన్నికల్లో చంద్రన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు మీ వంతు సహకారం అందించండి.

**యువనేతను కలిసిన శ్రీ సత్యసాయి జిల్లా ముస్లిం ప్రతినిధులు**

శ్రీ సత్యసాయిజిల్లా ముస్లిం మైనారిటీల ప్రతినిధులు ఓడీసీలో యువనేత నారా లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. గత ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు అమలుచేసిన సంక్షేమ పథకాలన్నింటినీ వైసిపి ప్రభుత్వం రద్దుచేసింది. జగన్మోహన్ రెడ్డి ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేస్తామని చెప్పి నాలుగు సంవత్సరాలైన ఆ ఊసేలేదు. దుల్హాన్ పథకం కింద పేద ముస్లింల వివాహానికి రూ.50వేల నుంచి లక్షకు పెంచుతానని చెప్పి జగన్ చేతులెత్తేశాడు. పదోతరగతి పాసైన వారికి మాత్రమే ఇస్తామంటూ కొర్రీలు పెడుతున్నారు. వైఎస్సార్ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన హజ్ హౌస్ ను వైసిపి పాలనలో పాడుబెట్టారు. ప్రతి మండలంలో ముస్లిం విద్యార్థుల కోసం ఉర్దూ పాఠశాల నిర్మించండి. పుట్టపర్తి పంచాయితీలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన షాదీ మహల్ కు బాత్రూమ్స్, విద్యుత్, అండర్ గ్రౌండ్ డ్రైనేజి సౌకర్యం కల్పించాల్సి ఉంది. ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. షాదీ మహల్ లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.25లక్షలు కేటాయించి ఉపయోగంలోకి తేవాలి. టిడిపి ప్రభుత్వం వచ్చాక పేద ముస్లింలకు రంజాన్ తోఫాను పునరుద్ధరించండి. వైసిపి ప్రభుత్వం వచ్చాక వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నాయి. ఖబరిస్తాన్ లకు ప్రహరీగోడలు లేక ఆక్రమణలకు గురవుతున్నాయి. టిడిపి ప్రభుత్వం వచ్చాక భద్రత కల్పించండి. మసీదుల మరమ్మతులకు స్పెషల్ గ్రాంటు మంజూరు చేయండి.



**నారా లోకేష్ స్పందిస్తూ...**

దేశంలోనే ముస్లిం మైనారిటీలకు మొట్టమొదటిసారిగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటుచేసి వారి సంక్షేమానికి కృషిచేసింది అన్న ఎన్టీఆర్. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిం మైనారిటీల ఆస్తులకేగాక వారి మాన,ప్రాణాలకు కూడా రక్షణలేని పరిస్థితి నెలకొంది. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం, పలమనేరు మిస్బా, నర్సరావుపేటలో వక్ఫ్ ఆస్తుల కోసం పోరాడుతున్న ఇబ్రహీంను పొట్టనబెట్టుకుంది వైసిపి నేతలే. టిడిపి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చాక ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటుచేసి మైనారిటీ సోదరులకు అండగా నిలుస్తాం. కడపలో హజ్ హౌస్, పుట్టపర్తిలో షాదీ ఖానాలకు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించి వినియోగంలోకి తెస్తాం. ముస్లింలకు గతప్రభుత్వం అమలుచేసిన పథకాలన్నింటినీ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పునరుద్ధరిస్తాం. ముస్లిం సోదరులంతా తిరిగి చంద్రన్నను సిఎం చేసేందుకు మీ వంతు సహకారం అందించండి.



**యువనేతను కలిసిన సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికులు**

**ప్రాజెక్టును దత్తత తీసుకుని మరింత విస్తరిస్తానని యువనేత హామీ**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో సత్యసాయి వాటర్ వర్క్స్ లో పనిచేస్తున్న కార్మికులు యువనేత నారా లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు 1995లో భగవాన్ సత్యసాయి బాబా ఏర్పాటుచేసిన సత్యసాయి వాటర్ వర్క్స్ లో 572మంది పనిచేస్తున్నాం. ఈ పథకం ద్వారా 725 గ్రామాలకు తాగునీరు సరఫరా చేయాలన్న లక్ష్యంతో అప్పట్లో సత్యసాయి వాటర్ బోర్డును ఏర్పాటుచేశారు. బోర్డు ఏర్పాటైనప్పటి నుంచి గత 25 సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టును ఎల్ అండ్ టీ సంస్థ నిర్వహిస్తోంది. ఈ పథకం నిర్వహణకు సంబంధించి ఎల్ అండ్ టి సంస్థకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో గత ఏడాది జూన్ నుంచి ఆ సంస్థ నిర్వహణ బాధ్యతనుంచి తప్పుకుంది. అప్పటినుంచి ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ ప్రాజెక్టు మూసివేత దిశగా నడిపిస్తున్నారు. ప్రస్తుతం 70గ్రామాలకు నీటిసరఫరా నిలిచిపోయింది. చాలాచోట్ల పైప్ లైన్ల మరమ్మతులు, పంపుల మరమ్మతులు చేపట్టలేదు. కాలిపోయిన మోటార్లకు మరమ్మతులు లేవు. అటవీ ప్రాంతంలో ఉన్న పంప్ హౌస్ లకు ఏడాదికి పైగా విద్యుత్ సౌకర్యం కూడా లేదు. వాటర్ వర్క్స్ కార్మికులకు నెలలతరబడి జీతాలు పెండింగ్ లో ఉన్నాయి. కార్మికులకు ఈపిఎఫ్, ఈఎస్ఐ ఖాతాలకు 9నెలలుగా నిధులు జమచేయడంలేదు. చనిపోయిన, రిటైరైన కార్మికుల కుటుంబాలకు చాలాకాలంగా గ్రాట్యుటీలు పెండింగ్ లో ఉన్నాయి. డ్యూటీ సమయంలో ప్రమాదానికి గురైన కార్మికులకు ఎటువంటి బీమా సౌకర్యం లేదు. వేతనాల విషయంలో కనీస వేతన చట్టాన్ని అమలుచేయడం లేదు. ఎల్ అండ్ టి సంస్థ ప్రాజెక్టును నిర్వహిస్తున్న సమయంలో కార్మికులకు బోనస్, లీవ్ ఎన్ క్యాష్ మెంట్ సౌకర్యం కల్పించగా, ప్రస్తుతం అవన్నీ నిలిపివేశారు. సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలి. ప్రతినెలా సకాలంలో కార్మికులకు వేతనాలు అందేలా చూడాలి. విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రమాదబీమా అమలుచేయాలి. కార్మికులకు సంబంధించి ఈపిఎఫ్, ఈఎస్ఐ సమస్యలను పరిష్కరించాలి. పదవీ విరమణ చేసిన, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు




గ్రాట్యుటీ, గతంలో మాదిరి లీవ్ ఎన్ క్యాష్ మెంట్, బోనస్ సౌకర్యాలను పునరుద్ధరించాలి.

**యువనేత నారా లోకేష్ స్పందిస్తూ...**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో లక్షలాది ప్రజల దాహార్తిని తీర్చడానికి వందలకోట్ల రూపాయలతో భగవాన్ సత్యసాయి ప్రాజెక్టును ఏర్పాటుచేస్తే... జగన్ ప్రభుత్వం నిర్వహణ చేతగాక ఏకంగా ప్రాజెక్టునే మూతవేసే పరిస్థితికి తెచ్చింది. ప్రాజెక్టును నిర్వహించడం చేతగాని దద్దమ్మ ప్రభుత్వం కరువు ప్రాంత ప్రజలను దాహార్తిని ఏవిధంగా తీరుస్తుంది? ముఖ్యమంత్రి జగన్, స్థానిక ప్రజాప్రతినిధులకు కమీషన్లపై ఉన్న శ్రద్ధ... ప్రాజెక్టు నిర్వహణపై లేదు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సత్యసాయి వాటర్ వర్క్స్ పథకాన్ని దత్తత తీసుకుంటా. సత్యసాయి తాగునీటి ప్రాజెక్టును మరింత సమర్థవంతంగా నిర్వహించి, ప్రాజెక్టు పరిధిని మరిన్ని గ్రామాలకు విస్తరించేందుకు కృషిచేస్తాం. సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికులకు అండగా నిలిస్తాం. అధికారంలోకి వచ్చాక వారి సేవలను వినియోగించుకుంటాం. సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తాం.

# బటన్... రివర్స్ బటన్‌లతో ప్రజాధనం లూటీ

(మొదటిపేజి తరువాయి)

సాంపిల్‌గా మాత్రమే చూపించాం. పూర్తి స్థాయిలో నువ్వు భయంతో బ్రతికేలా చేసే బాధ్యత నాది అని లోకేష్ చెప్పారు. ఒక్క ఛాన్స్ అన్న మోళీ మోహన్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసాడని విమర్శించారు. జాబ్ క్యాపిటల్‌గా ఉన్న ఆంధ్రా ని గంజాయి క్యాపిటల్‌గా మార్చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ ఛార్జీలు 7 సార్లు పెంచాడు. ఆర్టీసీ ఛార్జీలు 3 సార్లు పెంచాడు. పెట్రోల్, డీజిల్ ధరల్లో ఏపీ నంబర్1. ఇంటి పన్ను రెట్టింపు చేసాడు. చెత్త పన్ను వేసాడు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయి. ఇదే రివర్స్ బటన్ అని లోకేష్ వివరించారు.

చంద్రబాబు సంక్షేమ హాస్టల్స్ లో ఉండే విద్యార్థులకు మెస్ ఛార్జీలు, కాస్మెటిక్స్ ఛార్జీలు పెంచి ఆదుకున్నారని చెప్పారు. మోళీ మోహన్ గొప్పగా విద్యా దీవెన, వసతి దీవెన అని పేరు మార్చారే తప్ప ఈ నాలుగేళ్లలో ఒక్క రూపాయి మెస్ ఛార్జీలు, కాస్మెటిక్స్ ఛార్జీలు పెంచలేదన్నారు.జగన్ ఖైదీ కాబట్టి విద్యార్థుల కంటే ఖైదీలకు ఎక్కువ ఛార్జీలు ఇస్తున్నాడని విమర్శించారు. యువతకు అనేక హామీలు ఇచ్చిన మోళీ మోహన్ ఆఖరికి యువత చెవిలో క్యాలీఫ్లవర్ పెట్టాడని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు. డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. జగన్ విశాఖ, అనంతపురం, గుంటూరులో మూసేసిన స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించడంతో పాటు అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం అని లోకేష్ వెల్లడించారు. మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. అందుకే మహిళలు ఎక్కడ చీపుర్లతో కొడతారో అని బయపడి పరదాలు కట్టుకొని తిరుగుతున్నాడని చెప్పారు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు రూ. 2500 కోట్లు కొట్టేసాడని ఆరోపించారు.

**పన్నుల భారం తగ్గిస్తాం**

టిడిపి అధికారంలోకి వచ్చాక పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం. రైతుల్ని ఆదుకోకపోగా మోళీ మోహన్ మోటార్లకు మీటర్లు పెడుతున్నాడన్నారు. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు అవుతాయని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడని విమర్శించారు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల రక్షణ కోసం బీసీ రక్షణ చట్టం తీసుకొస్తామని వెల్లడించారు. పుట్టపర్తిలో ఉన్న రెడ్డి సామాజికవర్గం వారు కూడా ఆలోచన చేయాలని కోరారు. మీరు ఎన్నో త్యాగాలు చేసి జగన్‌ని గెలిపించుకున్నారు. మీరు కనీస గౌరవం దక్కిందా? అని ప్రశ్నించారు. సజ్జల రామకృష్ణా రెడ్డి, విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి తప్ప ఇతర ఏ రెడ్డి సోదరుడు కైనా జగన్ పాలనలో న్యాయం జరిగిందా? జగన్ పాలనలో కాంట్రాక్టులు చేసిన రెడ్డి సోదరులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పర్ తుంగభద్ర కోసం కేంద్రం 5300 కోట్లు కేటాయించింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రిలయన్స్, అమరరాజా, జాకీ వెళ్లిపోవడం వలన రాయలసీమ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారన్నారు. హంద్రీనీవా, గాలేరు నగరి ఇలా టిడిపి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసింది 11 వేల కోట్లు. జగన్ 4 ఏళ్లలో ఖర్చు చేసింది 2,700 కోట్లు మాత్రమే అని వివరించారు. జగన్ కి ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నా. అనంతపురం కి నువ్వు తెచ్చిన ఒక్క కంపెనీ ఉందా?ఒక్క అభివృద్ధి కార్యక్రమం నువ్వు చేసావా? అని ప్రశ్నించారు.



**దోపిడీ ఎమ్మెల్యే**

పుట్టపర్తి ఎమ్మెల్యే పేరు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి. ఆయన ప్రజా ధనం దోపిడీ లో దిట్ట. అందుకే ఆయన పేరు మార్చాను దోపిడీకుంట శ్రీధర్ రెడ్డి అని లోకేష్ చెప్పారు. దోపిడీకుంట శ్రీధర్ రెడ్డి, ఆయన అనుచరులు కలిసి ఆధ్యాత్మిక కేంద్రాన్ని అరాచక కేంద్రంగా మార్చేశారన్నారు. ముందు మీకు జగన్, దోపిడీకుంట శ్రీధర్ రెడ్డి పుట్టపర్తికి ఇచ్చిన హామీలు గుర్తుచేస్తాను. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అత్యధిక వలసలు ఉన్న ప్రాంతం పుట్టపర్తి. అలాంటి ప్రాంతానికి హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు తీసుకొచ్చి సాగు, తాగు నీరు అందించాలనే ఉద్దేశంతో 90 శాతం పనులు పూర్తి చేసాం. ప్రధాన కాలువ పనులు కూడా పూర్తి చేసాం. 2018 లో చంద్రబాబు ఇక్కడికి వచ్చినప్పుడు 193 చెరువులకు నీరు అందించడం కోసం 2018లో ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. డిపిఆర్ పూర్తిచేసి పనులు ప్రారంభించిన సమయంలో ప్రభుత్వం మారింది. పుట్టపర్తి నియోజకవర్గానికి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ఎత్తిపోతల పథకం పూర్తి చేసి 193 చెరువులకు నీరిస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక రెండేళ్ల పాటు దాని ఊసే ఎత్తలేదు. రెండేళ్ల కిందట ఓ జీవో విడుదల చేశారు. 864 కోట్లతో ప్రాజెక్టు నిర్మిస్తామని గొప్పగా ప్రకటించారు. ఆ రోజు స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేసిన హడావిడి మాములుగా లేదు. కొన్ని లక్షలు ఖర్చుచేసి పెద్ద ర్యాలీ చేశారు. ఇక ప్రాజెక్టు కట్టేసినట్లే అని ప్రజలంతా అనుకున్నారు. కాని రెండేళ్లు గడుస్తున్నా అతీగతీ లేదు. రెండేళ్లుగా ఒక్క గంప మట్టి కూడా తీయలేదు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే దోపిడీకుంట శ్రీధర్ రెడ్డి కోట్లు పెట్టి ఓ ఇంద్ర భవనం లాంటి ఇల్లు కట్టుకున్నాడు కానీ నియోజకవర్గ ప్రజలకు మాత్రం చేసింది శూన్యం అని లోకేష్ వివరించారు. జగన్ రెడ్డి పుట్టపర్తికి వచ్చినపుడు మరో హామీ కూడా ఇచ్చారు. పుట్టపర్తిని అధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా పర్యాటకంగా కూడా డెవలప్ చేస్తానన్నారు. చిత్రావతిలో, బుక్కపట్నం చెరువులో బోటింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టపర్తికి వచ్చింది లేదు. నిధులు ఇచ్చింది లేదు. పైగా ఈ వైసిపి బ్యాచ్ పుట్టపర్తిలో ఉన్న ప్రశాంతతను, అందాన్ని కూడా చెడగొట్టారు. మురుగునీటి శుద్ధి కేంద్రం (డ్రైనేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్) నిర్వహణను గాలికొదిలేయడంతో ఇప్పుడు ప్రతిరోజు పుట్టపర్తిలోని కొన్ని లక్షల లీటర్ల మురుగు నీరు బుక్కపట్నం చెరువులోకి వెళ్తోంది. అదే చెరువులో నుంచి తాగునీరు వెళ్తున్న గ్రామాల్లో జనం రోగాల బారిన పడి అవస్థలు పడుతున్నారు. వైసిపి బ్యాచ్ కబ్జాలు, దౌర్జన్యాల కారణంగా పుట్టపర్తికి భక్తులు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. బుక్కపట్నం మండలంలోని మారాల జలాశయాన్ని 0.5 టీఎంసీల కెపాసిటీతో 2018లోనే చంద్రబాబు పూర్తి చేశారు. కాలువలు పూర్తి చేసి బుక్కపట్నం, ముదిగుబ్బ మండలాల్లో వేల ఎకరాలకు ఆయకట్టుకు నీరందించే క్రమంలోనే ప్రభుత్వం మారిపోయింది. పాదయాత్రలో భాగంగా మారాల వచ్చిన జగన్ రెడ్డి కాలువలు పూర్తి చేసి ఆయకట్టుకు నీరందిస్తామన్నారని చెప్పారు. దోపిడీకుంట శ్రీధర్ రెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే నా లేక హైదరాబాద్ ఎమ్మెల్యే నా? అని ప్రశ్నించారు. ఆయన నియోజకవర్గంలో ఉండేది తక్కువ. హైదరాబాద్ లో ఉండేది ఎక్కువ అని చెప్పారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎవరు లేఅవుట్ వేసినా ఎమ్మెల్యే గారికి కప్పం కట్టాల్సిందే. ఈయనకు కప్పం కడితే చాలు. ప్రభుత్వ అనుమతులేమి అవసరం లేదు. ఈయన వసూలు చేస్తున్న ట్యాక్స్ కారణంగా ఏ ఒక్కరూ లేఅవుట్‌కు అనుమతులు తీసుకోవడం లేదు. పుట్టపర్తి చుట్టూ పర్మిషన్ లేని లేఅవుట్ లు కొన్ని వందలు వెలిశాయని వివరించారు. పుట్టపర్తిలో ఓ బిల్డర్ ను బెదిరించి కోటిన్నర రూపాయాలు వసూలు చేశారు. ఓడీసీ మండలంలో టీచర్లంతా కలిసి ఏర్పాటు చేసుకున్న లేఅవుట్ కోసం కోటి రూపాయలు తీసుకున్నారు. కొత్తచెరువు వద్ద ఓ లేఅవుట్‌కు దారి కోసం నిర్మించిన బ్రిడ్జి అనుమతి కోసం 75 లక్షలు వసూలు చేశారు అని ఆరోపించారు. పుట్టపర్తిలో ఈ ఎమ్మెల్యే చేసిన అరాచాకాలు, అక్రమాలు చెప్పుకుంటూ పోతే రోజంతా సరిపోతుందన్నారు. పుట్టపర్తిని జిల్లా కేంద్రం చేస్తారని ముందుగానే తెలుసుకుని టౌన్ చుట్టుపక్కల అతి తక్కువ ధరకు వందల ఎకరాలు కొన్నారు. ఇది కదా అసలైన క్విడ్ ప్రోకో అంటే అని పేర్కొన్నారు. ఇతర జిల్లాలకు చెందిన వైకాపా నాయకులు కూడా జిల్లా కేంద్రం ప్రకటించడానికి కొద్ది రోజుల ముందు ఇక్కడ భూములు కొన్నారు. భూ వివాదాలు వీరే సృష్టిస్తారు. తర్వాత వాటిని పరిష్కరించినట్లు కలరింగ్ ఇచ్చి కమీషన్ రూపంలో లక్షలు కొట్టేస్తారని చెప్పారు. నాలుగేళ్లలో వందల కోట్లు అక్రమంగా సంపాదించారు. ఇక్కడ సంపాదించిన డబ్బును తీసుకెళ్లి బెంగళూరు, హైదరాబాద్ లో పెట్టుబడి పెడుతున్నారన్నారు.

భూముల్లో కోట్లు గడించిన ఎమ్మెల్యే పేదల బియ్యాన్ని కూడా వదలడం లేదు. బినామీలను ముందు పెట్టి ప్రతి రోజు రేషన్ బియ్యాన్ని కర్ణాటకకు తరలిస్తున్నారు. మిల్లుల వ్యాపారులతో కుమ్మక్కై దందా చేస్తున్నారు. ఇక్కడ రేషన్ బియ్యాన్ని కర్ణాటకలో పాలిష్ చేసి సన్నబియ్యంగా మారుస్తున్నారు.

IVలో







# బటన్... రివర్స్ బటన్‌లతో ప్రజాధనం లూటీ

(III తరువాయి)

కర్ణాటకలో 10 రూపాయల తక్కువకు కొని ఇక్కడ 10 రూపాయలు ఎక్కువకు ఇస్తున్నారని చెప్పారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రధాన సమస్య స్థానికంగా ఉపాధి అవకాశలు లేకపోవడం. ఓడీసీ, నల్లమాడ, అమడగూరు మండలాల నుంచి పెద్దఎత్తున కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. ఇక్కడి నుండి కేరళకు వెళ్లిన కొందరు అక్కడ బిక్షాటన చేసి బతుకుతున్న దౌర్భగ్యం. ఈ పరిస్థి మారాలంటే నియోజకవర్గంలో పెద్దఎత్తున పరిశ్రమలు రావాలి. గతంలో జగన్ రెడ్డి తండ్రి రాజశేఖర్ రెడ్డి అమడగూరు మండలంలో సైన్స్ సిటీ, సోలార్ సిటీ ఏర్పాటు చేస్తామని చెప్పి వేల ఎకరాల భూమి సేకరించారు. పూర్తిగా పరిహారం కూడా ఇవ్వలేదు. అయితే ఇప్పటివరకు అక్కడ ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. తండ్రి ఇచ్చిన హామిని అమలు చేయడంలో జగన్ రెడ్డి పూర్తిగా ఫెయిలయ్యారు అని విమర్శించారు. పుట్టపర్తి సమీపంలోని కప్పలబండ పరిధిలో పరిశ్రమల ఏర్పాటుకు టిడిపి శ్రీకారం చుట్టింటి. ఏపీఐఐసీ ద్వారా 110 ఎకరాలు సేకరించి ఎంఎస్ఎంఈ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసాం. అయితే దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారిపోవడంతో అవన్ని ముందుకు సాగలేదు. టిడిపి అధికారంలోకి రాగానే పుట్టపర్తి చుట్టూ పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేసి ఇక్కడి యువతకు ఉపాధి కల్పిస్తాం. పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లే దుస్థితి లేకుండా చేస్తాం అని వెల్లడించారు.

పుట్టపర్తి నియోజకవర్గంలో అన్ని రకాల పంటలు పండించేందుకు అనువైన భూములు ఉన్నాయన్నారు. అయితే సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. హంద్రీనీవా ద్వారా చెరువు నింపి ఉంటే రైతులు బాగుపడేవారు. అయితే పైనున్న జగన్ రెడ్డికి, ఇక్కడున్న ఎమ్మెల్యేకు వారి స్వప్రయోజనాలు తప్ప జనాలు గురించి పట్టదు. టిడిపి హయాంలోనే రాష్ట్రంలోనే రెండో అతి పెద్ద చెరువైన బుక్కపట్నం చెరువుకు నీరిచ్చాం. హంద్రీనీవా ప్రధాన కాలువ పూర్తి చేశాం. మళ్లీ అధికారంలోకి రాగానే పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి పుట్టపర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇస్తున్నా అని వెల్లడించారు. పుట్టపర్తిని జిల్లా కేంద్రం చేసి ఏడాది కావొస్తోంది. సత్యసాయి ట్రస్టు పుణ్యమా అని బిల్డింగులన్ని ఉచితంగా వచ్చేశాయి. కాని జిల్లా కేంద్రంలో ఏ ఒక్క డిపార్ట్ మెంట్లోనూ కూర్చోవడానికి కుర్చీలు కూడా లేవు. చాలా డిపార్ట్ మెంట్లలో ఇంటర్నెట్ ఫెసిలిటీ కూడా లేదు. చాలా విభాగాల్లో ఫైల్స్ పెట్టుకోవడానికి బీరువాలు లేవంటే ఉద్యోగుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. డీఎంహెచ్ వో ఆఫీసులో ఉద్యోగులు మొన్నటివరకు నేలమీద కూర్చొని పనిచేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మౌలిక వసతులు కల్పిస్తాం అని చెప్పారు. పుట్టపర్తి టౌన్ లో ప్రతి ఇంటికీ త్రాగునీరు అందించేందుకు టిడిపి హయాంలో 100 కోట్ల రూపాయిలతో ప్రాజెక్టు పనులు ప్రారంభించినట్టు తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే ప్రాజెక్టు పూర్తిచేస్తామని ప్రకటించారు. టిడిపి హయాంలో కట్టిన టిడ్కో ఇళ్ల మంజూరు చెయ్యకుండా లబ్ధిదారులను వైసిపి ప్రభుత్వం వేధిస్తుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మిగిలిన మౌలిక సదుపాయాలు కల్పించి ఇళ్లు కేటాయిస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.



## బీసీలపై మళ్ళీ కక్ష సాధింపు చర్యలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి జీర్ణించుకోలేక బీసీల మీద మళ్ళీ జగన్ కక్ష సాధించటం మొదలు పెట్టారు. నర్సీపట్నంలో తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఇంటికి మళ్ళీ వచ్చిన సిఐడి పోలీసులు వచ్చి 28వ తేదిన మంగళగిరి విచారణకి హాజరవ్వాలంటూ నోటీసులు జారీ చేశారని సమాచారం.

# అంతరాత్మ ప్రబోధానికి విలువ కడతారా?

(మొదటిపేజి తరువాయి)

భావించవచ్చు కదా. కానీ వారి అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు పై ఆరోపణలు చేసే నీచానికి దిగజారారు. ఒక పక్క ప్రజలలో తిరుగుబాటు, మరోవైపు సొంత పార్టీలో పెరుగుతున్న ధిక్కార ధోరణులతో వైసీపీ నాయకత్వం పూర్తిగా ఆత్మరక్షణలో పడిందని స్పష్టమవుతోంది. చంద్రబాబు అనుమతించిన పక్షంలో వైసీపీ ఎమ్మెల్యేల లో చాలామంది ఆపార్టీని వీడేందుకు సిద్ధంగా వున్న వాతావరణం కనిపిస్తోంది. అటువంటప్పుడు వారిని ప్రలోభ పెట్టాల్సిన అవసరం ఎవరికుంటుంది? టిడిపి పై అసంబద్ధ ఆరోపణలతో వైసీపీ నాయకుల్లో వున్న అసహనం మరోమారు బహిర్గతం అయింది.

# అన్నీ అబద్ధపు లెక్కలే: యనమల

(మొదటిపేజి తరువాయి)

వడ్డీలకు చెల్లిస్తున్న మొత్తం ఎంత? అన్న విషయాలపై ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోందనీ ఆరోపించారు. వస్తున్న ఆదాయానికి మించి ఖర్చులు పెరిగిపోయి తారస్థాయికి చేరడంతో రెవెన్యూ లోటు భారీగా పెరిగిపోయిందన్నారు. ఇది రాష్ట్ర భవిష్యత్‌కు గొడ్డలిపెట్టు లాంటిదని. రూ.1,23,948 కోట్లు ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ (బడ్జెట్‌లో చూపెట్టనివి) ఉండడం క్లాసిక్ డెట్ ట్రాప్ కు సంకేతమన్నారు. కొత్త అప్పుల్లో 80% మొత్తాన్ని పాత అప్పులు తీర్చేందుకే ఉపయోగిస్తున్న విషయం కాగ్ లెక్కల ద్వారా స్పష్టమైందన్నారు. రాష్ట్ర ఆదాయం లక్షా 6 వేల కోట్లు అయితే, అప్పులు, వడ్డీలు, జీతాలు, పెన్షన్లు కలిపి రూ.97 వేల కోట్లుగా ఉంది. అంటే, సంక్షేమమైనా, అభివృద్ధి అయినా అప్పు చేస్తేనే అన్న చందంగా తయారైంది. ఇదీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి. అప్పు చేసిన దానిలో మూలధన వ్యయం (ఆస్తుల కల్పనకు ఉపయోగించింది) కోసం ఖర్చు చేసింది కేవలం రూ.16 వేల కోట్లు. అంటే, అప్పు చేసిన దాంట్లో కూడా రెండితలు రోజువారీ ఖర్చులకే సరిపోతుందన్నారు. ఇంత దారుణమైన పరిస్థితి స్వతంత్రం వచ్చిన తర్వాత ఎన్నడూ లేదని ,2020-21 చివరకు రూ.86 వేల కోట్లు ఉన్న బడ్జెట్‌లో చూపని అప్పులు (ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్) 2021-22 సంవత్సరం చివర నాటికి రూ.1 లక్షా 25 వేల కోట్లకు చేరాయి. అంటే, 3 సంవత్సరాల్లో అసెంబ్లీకి చెప్పకుండా, బడ్జెట్ పుస్తకాల్లో చూపకుండా రూ.1 లక్షా 25 వేల కోట్లు అప్పులు చేశారన్నారు. ఏడాదికి సుమారు రూ.1 లక్షా కోట్లు అప్పులు చేస్తున్నా జగన్ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో సంక్షేమానికి ఖర్చు పెట్టింది అదనంగా రూ.5 వేల కోట్లు మాత్రమేనన్నారు. కాగ్ రిపోర్టు లెక్కల ప్రకారం 2018-19 నాటికి సోషల్ సర్వీసెస్ మీద ఖర్చు రూ.64 వేల కోట్లు ఉండగా, 2021-22 నాటికి రూ.69 వేల కోట్లకు చేరింది. లక్ష కోట్లకు మించి అప్పు చేస్తే అందులో రూ.5 వేల కోట్లు మాత్రమే పేదలకు ఖర్చు చేశారన్నారు. ఇదీ పేదల సంక్షేమంపై జగన్ కు ఉన్న చిత్తశుద్ధి ఆయన విమర్శించారు.

# కట్టుకథల సాక్షి తప్పుడు కథనాలపై లీగల్ నోటీసులు ఇస్తున్నా

- ఐటీ శాఖ దర్యాప్తులో నాకు క్లీన్ చిట్ ఇచ్చారు
- అయినా అవాస్తవాలు సాక్షిలో ప్రచురించి నాపై బురద చల్లుతున్నారు
- సాక్షి అసత్యపు రాతలపై లీగల్‌గా ఫైట్ చేస్తా
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిలారు రాజేష్

అక్రమాస్తుల క్విడ్ ప్రోకో పెట్టుబడులకి పుట్టిన విషపుత్రిక సాక్షిలో తనపై వేస్తున్న నిరాధార కథనాలపై న్యాయపరంగా పోరాడతానని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిలారు రాజేష్ ప్రకటించారు. ఐటీ దర్యాప్తు పేరుతో తనపై సాక్షి బురద చల్లుతోందని, ఆ ఐటీ దర్యాప్తు అప్పుడే ముగిసిందని. తనకి క్లీన్ చిట్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. టీడీపీలో బలోపేతం చేయడానికి పన్నెండేళ్లుగా వివిధ హోదాలలో పనిచేస్తున్నానని. కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్న తనపై వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమ కేసులు బనాయించేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం కుట్రతో ఐటీ దాడులు చేయించిందన్నారు. ఐటీ విచారణలో భాగంగా ఐదు రోజులపాటు తనను, తన కుటుంబాన్ని ఎన్నో ఇబ్బందులకి గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై ఆరోపణలు రుజువు చేయలేక ఆనాడే ఐటీ శాఖ విచారణ ముగించి క్లీన్ చిట్ ఇచ్చిందని చెప్పారు. ఇదే తన చిత్తశుద్ధి, నిజాయితీకి నిదర్శనం అని పేర్కొన్నారు. తనకి సంబంధించిన ఆరు సంవత్సరాల ఐటీ రిటర్న్‌లను యధాతథంగా ఆమోదించిన ఐటీ శాఖ ఒక్క ఏడాది రిటర్న్‌లో తన పూర్వీకుల ఆస్తిని అమ్మిన దానిపై కేపిటల్ గెయిన్స్ పూర్తిగా కట్టలేదని తనకి నోటీసులు ఇచ్చారని తెలిపారు. అది వ్యవసాయ భూమి అని, దానికి కేపిటల్ గెయిన్స్ వర్తించదని తాను అప్పీల్ చేసుకున్నానని వివరించారు. దీనినే సాకుగా తీసుకుని అసెంబ్లీలో, బయట వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు, వారి సాక్షి పత్రికలో కథనాలు పూర్తిగా అవాస్తవాలని ఖండించారు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని వేల కోట్ల అవినీతికి పాల్పడిన జగన్ రెడ్డి సీబీఐ ఈడీ వేసిన 12 చార్జిషీట్ల కేసులు ఎదుర్కొంటూ ఎదుటివారిపై అవినీతి ఆరోపణలు చేయడం హాస్యాస్పదం అని అన్నారు. ఉద్యోగం, వ్యాపారం, కనీస చదువులేని జగన్ రెడ్డి ఆదాయం 2004లో రూ.2 లక్షలు మాత్రమేనని, నేడు లక్షల కోట్లకు అధిపతి ఎలా అయ్యాడో ఆ విజయరహస్యం ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన నుంచి టిడిపి నేతలపై చేస్తున్న ఆరోపణలపై కనీసం ఒక్క చార్జిషీట్ కూడా వేయలేకపోవడం వైసీపీవన్నీ తప్పుడు ఆరోపణలేనని తేటతెల్లం అయ్యాయన్నారు. టిడిపి రూ.6 లక్షల కోట్ల కుంభకోణాలకి పాల్పడిందని, అసత్య ఆరోపణలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి, తరువాత రూ.2 వేల కోట్ల కుంభకోణం అని, మరోసారి రూ.143 కోట్ల అవినీతి అని, నేడు సాక్షి కథనంలో రూ.157 కోట్ల కుంభకోణం జరిగిందని అంటున్నారని, ఇందులో ఏది నిజమే సాక్షి యజమాని చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ సృష్టించిన ఈ స్కాములలో తాను కీలకపాత్ర పోషించారని ప్రచురించడం ముమ్మాటికీ తన పరువు ప్రతిష్టలని మంటగలిపేందుకు ఉద్దేశపూర్వకంగా ప్రచురించినదేనని స్పష్టం అవుతోందన్నారు. ఆదాయపు పన్ను దాడుల్లో గానీ, తరువాత ఐటీ శాఖ ఇచ్చిన నోటీసుల్లోగానీ తనకు ఏ వ్యవహారాల్లో కూడా సంబంధం లేదని తేల్చి, ఆ ఫైల్‌ను క్లోజ్ చేసిందని, అయినా ఆదాయపన్నుశాఖ పేరుతో తనపై సాక్షి మీడియాలో పదేపదే విషప్రచారం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



డ్వాక్రామహిళలకు టీడీపీప్రభుత్వం ఏంచేసిందో ఆధారాలతో సహా నిరూపించడానికి సిద్ధం. డ్వాక్రా మహిళలకు 4విడతల్లో రుణమాఫీ చేస్తానన్న జగన్, దాన్ని ఎంతసక్రమంగా అమలుచేశాడో తెలుస్తుంది.

- కిమిడి కళా వెంకటరావు,మాజీ మంత్రి

# జగన్‌ది రాజకీయ డ్రామా..!

మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అరకు నియోజకవర్గ అరకువేలి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆంధ్రప్రదేశ్ వైసిపి ప్రభుత్వం శాసన సభలో ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం బోయ వాల్మీకి కులస్తుల్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేయడాన్ని నిరసిస్తూ అరకు వేలి మండల కేంద్రంలో భారీ ర్యాలీ ధర్నా నిర్వహించి మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో బోయ వాల్మీకి కులస్తులను గిరిజన తెగలో కలపడం చాలా దుర్మార్గమని గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపిలు బాధ్యతగా రాజీనామాకు సిద్ధం కావాలని రాష్ట్రంలో ఉన్నటువంటి సుమారుగా 35 లక్షల జనాభా ఉన్న గిరిజన ప్రజలు ఎంతో నష్టపోతారని తీవ్రంగా ఖండిస్తున్నామని అదే విధంగా కేవలం ఒక కులం ఓట్లు కోసం రాష్ట్రంలో ఉన్న అన్ని గిరిజన తెగలకి అన్యాయం చేయడం అనేది ఇది తగదు కేవలం ఒక బోయి వాల్మీకి కులస్తులు మాత్రమే ఈ రాష్ట్రంలో సుమారుగా 40 లక్షల మంది జనాభా ఉన్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెచ్చిన గిరిజనుల గుండె కాయలంటి జీవో నెంబర్ 3అమలులో ఉండి గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఉండెదాని ఇప్పుడు వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన మరుక్షణం జీవో నెంబర్ 3 రద్దు చేయడం చాలా దుర్మార్గమని ఆదివాసీల జాడలేకుండా చూడటానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ ప్రకారం గిరిజనులకి 6.5% మాత్రమే రిజర్వేషన్ ఉందని బోయ వాల్మీకి కులన్ని ఎస్టీ జాబితాలో చేర్చడం ఆదివాసీలకు తీవ్రంగా అన్యాయమని బోయ వాల్మీకి కులస్తులు గిరిజన జాబితాలో చేరిస్తే నిజమైన ఆదివాసులు వెనుకబడిపోయి తీవ్ర నష్టపోయే పరిస్తితి ఏర్పడుతుందని తక్షణమే బోయ వాల్మీకి కులస్తులను గిరిజన తెగలలో చెరచడాన్ని ఉపసహారించుకోవలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట మండల అధ్యక్షుడు బాబురావు ప్రధాన కార్యదర్శి మహదేవ్ స్టేట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు దోన్ను దొర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు అబ్రహం పార్లమెంట్ కోశాధికారి వంతాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారం చేయాలి : బాబా ఫక్రుద్దీన్ వలి



బుక్కరాయసముద్రం మండలం లోని జన చైతన్య నగర్ కాలనీ యందు 70 కుటుం బాలకు నీటి సమస్య పరిష్కారం చేయాలని టి.ఎన్.టి.యూ.సి. నాయకులు హట్టు ఖాదర్ వలి టీడీపీ శ్రేణులుతో కలిసి బుక్క రాయసముద్రం మండలం ఎం.పీ.డీ.ఓ. కార్యాలయంలో ఏ.ఓ.కి వినతిపత్రం అంద జేశారు. ఎం.పీ.డీ.ఓ. దృష్టికి తీసుకెళ్ళతామని ఏ.ఓ.తెలిపారు. రంజాన్ మాసం కావడంతో ముస్లిం మైనారిటీలకు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఖాదర్ వలి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ గత ఏడాదిన్నరా నుండి నీటి సమస్య పరిష్కారం చేయుటలో గ్రామ పంచాయతీ అధికారులు, ఆర్.డబ్ల్యూ.యస్. అధికారులు విఫలమైనారని పేర్కొన్నారు. గతంలో ఉన్న చేతి పంపుకు ఎలక్ట్రికల్ మోటర్ బిగించారు. కొద్దీ రోజులు నీటి సరఫరా చేశారు. 6 నెలలు పై బడి మోటార్ పని చేయడం లేదు, నీరు సమృద్ధిగా ఉన్న నీటి సమస్య వస్తుందని వాపోయారు. అధికారులు స్పందించి వెంటనే నీటి సమస్య పరిష్కారం చేయాలని, లేదంటే ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.యన్.టి.యూ.సి. నాయకులు ఖాదర్ వలి, జిల్లా టీడీపీ మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి పి. తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి,తెలుగు యువత నాయకులు పూల మాబు, బి.సి. నాయకులు దూదేకుల మహబూబ్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## 4 ఎమ్మెల్సీలు గెలిచిన శుభ సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం : గుండ లక్ష్మీదేవి


80ఫీట్ రోడ్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా బీసీ అధ్యక్షులు ఆధ్వర్యంలో నాలుగు ఎమ్మెల్సీలు గెలిచిన శుభ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పాలభిషేకం చేశారు. ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాజకీయ రాజ్యాన్నత కల్పించడం జరిగిందని స్పష్టం చేశారు. అదేవిదంగా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పాలన సైతం బీసీల ఆర్థిక లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని. అదే స్ఫూర్తితో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో టిడిపి తప్పనిసరిగా విజయం సాధిస్తుందని, చంద్రబాబు నాయుడు తప్పనిసరిగా ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని మొన్న జరిగిన నలుగురు ఎమ్మెల్సీలలో ఇద్దరు బీసీలు ఇద్దరో రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు



విజయం సాధించారని స్పష్టం చేశారు. బీసీలు ఎప్పుడు వెన్నుదండగా ఉంటూ బీసీ కార్పొరేషన్ ద్వారా వారికి అవసరమైన రుణాలు పనిముట్లు తెలుగు దేశ ప్రభుత్వం హయాంలో అందించడం జరిగిందన్నారు.

## డ్వాక్రా మహిళలను వంచిస్తున్న జగన్ : ఆచంట సునీత

ఎన్నికల్లో తప్పుడుహామీలిచ్చి, అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి, డ్వాక్రామహిళలకు రుణమాఫీ చేయకుండా వారిని వంచిస్తున్నాడని, 2022 సెప్టెంబర్లో వారికి ఇవ్వాల్సిన ఆర్థిక సాయం, 2023 మార్చి ముగుస్తున్నా ఇవ్వలేదని, బడ్జెట్లో రూ.6వేలకోట్లు రుణమాఫీ చేసిన ట్టు ముఖ్యమంత్రి చెప్పడం ముమ్మాటికీ డ్వాక్రా సంఘాల్ని మోసగించడ మేనని టీడీపీ అంగన్ వాడీ, డ్వాక్రాసాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు నాలుగేళ్లలో జగన్ ఎంత ఆర్థిక సాయం చేశాడో చెప్పాలి. పూర్తి వాస్తవాలతో డ్వాక్రాసంఘాలకు చేసిన మేలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని ముఖ్యమం త్రిని డిమాండ్ చేస్తున్నామన్నారు. "ముఖ్యమంత్రి అయిన వెంటనే డ్వాక్రామహిళలకు పూర్తిరుణమాఫీచేస్తానన్న జగన్, ఈ నాలుగేళ్లలో ఎంతరుణమాఫీ చేశాడో చెప్పాలి. డ్వాక్రామహిళల సంక్షేమానికి



వైసీపీప్రభుత్వం వారికి ఎన్నిరుణాలు ఇచ్చిందో పూర్తివివరాలతో ముఖ్యమంత్రి తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని ఆమె అన్నారు. 2022 సెప్టెంబర్లో డ్వాక్రా మహిళలకు ఇవ్వాల్సిన సొమ్ము ఇవ్వని జగన్, 6నెలలుగా వారిని ఊరిస్తూ, నేడు ఆసరావారోత్సవాల పేరుతో పెద్దపెద్ద హోర్డింగులు, పత్రికల్లో ప్రకటనలతో ప్రజల్ని వంచిస్తున్నాడు. డ్వాక్రామహిళల్ని వంచించిన వ్యక్తి వారోత్సవాలు ఏంచేస్తాడో, ఎలాచేస్తాడో చెప్పాలి. జగన్ డ్వాక్రామహిళల ముందుకెళ్తే, వారు ప డుతున్న బాధలేంటో తెలుస్తాయి. జగన్ డ్వాక్రామహిళల్ని ప్రజల్ని మీటింగులకు తరలించే యంత్రాలుగా వాడుకుంటున్నాడు. జగన్ హాయాంలో డ్వాక్రాసంఘాలు నిర్వీర్యం అయ్యా యి. చంద్రబాబుహాయాంలో డ్వాక్రామహిళలకు చేస్తామన్న సాయంకంటే ఎక్కువే చేశారని ఆమె అన్నారు. డ్వాక్రా రుణాలు, పసుపు-కుంకుమ సాయంకింద చంద్రబాబు డ్వాక్రామహిళలకు రూ.21వేల కోట్ల ఆర్థికసాయం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ.27వేలకోట్ల డ్వాక్రామహిళల రుణాల్ని రద్దుచేస్తానన్న జగన్, అధికారంలోకి వచ్చాక ఆ మొత్తాన్ని రూ.25వేల కోట్లకు తగ్గించాడు. చెప్పినమొత్తాన్నికూడా సక్రమంగా మాఫీ చేయకుండా అరకొర మాఫీలతో సరిపెడుతున్నాడు. డ్వాక్రామహిళలకు సెప్టెంబర్లో ఇవ్వాల్సిన రుణమాఫీ ఇప్పుడు ఇస్తున్న జగన్, 4వ విడత రుణమాఫీ ఎప్పుడు చేస్తాడు? డ్వాక్రామహిళలకు చేస్తున్న రుణమాఫీ సాయంతో పాటు, లబ్ధిదారులసంఖ్యను కూడా జగన్ ఏటా తగ్గించేస్తున్నాడు. 2020లో 77లక్షలని, 2021లో 78లక్షలని, 2022నాటికి ఆసంఖ్యను జగన్ 78లక్షల 90వేలు అంటున్నాడని ఆమె అన్నారు. గతప్రభుత్వంలో కోటిమంది ఉన్న డ్వాక్రామహిళలు, జగన్ ముఖ్యమంత్రి కాగానే ఎటుపోయారు. వారిసంఖ్య ఎందుకు తగ్గిందని ఆమె వాపోయారు.



గ్రాడ్యుయేట్, ఎమ్మెల్యేకోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగన్‌కు చావుదెబ్బ తగిలింది. ఇప్పుడు దళితల్ని మోసగించడానికి కొత్తనాటకాలు మొదలెట్టారు. రాష్ట్రంలో దళితులపై 7వేలకు పైగా దాడులు జగన్ జమానాలోనే జరిగాయి.

– ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే

# వైసిపిపై ప్రజల్లో తిరుగుబాటు వచ్చింది

– మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు



వైస్సార్సీపీ ప్రభుత్వం పై ప్రజల్లో తిరిగిబాటు వచ్చింది....మాజీమంత్రి గొల్లపల్లి

వైస్సార్సీపీ ప్రభుత్వం పై ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. లక్కవరం గ్రామంలో స్వర్గీయ అన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద గ్రామశేఖ అధ్యక్షులు బోనం సాయిరాం జెండాను ఆవిష్కరించగా. తదుపరి మంగేన భూదేవి ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎం జి గార్డెన్ లో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు ముఖ్య అతిథిగా చిటికెల రామ్మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు గొప్ప పరిపాలనా దక్షుడు. అపర చాణిక్యుడు. ప్రతి వాద భయాంకరుడు అన్నారు. ప్రపంచం మెచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో పనిచేస్తున్నందుకు గర్వపడున్నాను అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఈ నాలుగు సంవత్సరాలుగా ప్రజా పోరాటం చేస్తూ కార్యకర్తల ఆత్మవిశ్వాసం కోల్పోకుండా నడిపించిన గొప్ప నాయకుడు అన్నారు. ఆయన ఎన్నో అవమానాలను భరించి. పార్టీని నడిపించిన విధానం అమోఘం అన్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వం పై ప్రజలు పూర్తిగా విసుగు చెందారని దాని ఫలితమే నలుగురు శాసనమండలి సభ్యుల గెలుపు అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న పరిస్థితి చుస్తుంటే నూట డబ్బై అయిదు కి నూట డబ్బై అయిదు సీట్లు టీడీపీ గెలిచే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే రాజోలు నియోజకవర్గంలో గ్రామ గ్రామన విజయోత్సవ వేడుకలు నిర్వహించుకున్నాం అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవడం ఖాయం అన్నారు.

# 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో అయితాబత్తుల



అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి రాజులపూడి భీముడు ఆధ్వర్యంలో అమలాపురం మాజీ ఎమ్మెల్యే , అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన ఇదేమి కర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనందరావు అప్పన్న పేట. కరకాయపేట లో ఇంటి ఇంటికి తిరిగి ఈ ప్రభుత్వంలో జరుగతున్న అక్రమాలపైన ప్రజలకు వివరించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో ఆనందరావు మాట్లాడుతు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పై ఉన్నారు వ్యతిరేకత మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో రాష్ట్రం మొత్తం తెలిసిందని అని. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ ని చిత్తుగా ఓడించారాని. ఎమ్మెల్యే కోట ఎన్నికలలో వైసీపీ ఎమ్మెల్యే లే టిడిపి ఓటు వేసి టిడిపి అభ్యర్థిని గెలిపించి జగన్ పై వ్యతిరేకత చూపారని. రాష్ట్రంలో ప్రజలు కాకా సొంత పార్టీ ఎమ్మెల్యే లు కూడా నమ్మడంలేదని విమర్శించారు. రానున్న ఎన్నికలలో వైసీపీ ని చిత్తుగా ఓడించి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి ని చేయడానికి రాష్ట్రం మొత్తం ఎదురు చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి,మండలం పార్టీ అధ్యక్షులు మల్లుల పోలయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు కామన రాజు,సర్పంచ్ పెద్దిరెడ్డి రాము,రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పాలమూరి ధర్మపాల్,జిల్లా ఉపాధ్యక్షులు బడుగు సత్యనారాయణ.జిల్లా తెలుగురైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకరరావు,జిల్లా మహిళా ప్రధానకార్యదర్శి అధికారి జయ వెంకటలక్ష్మి,జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి కైరం రాము,నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు గొలకోటి చిన్న,నియోజకవర్గం తెలుగుయువత ఉపాధ్యక్షులు కాట్రు కృష్ణ,మాజీ ఎంపీటీలు యెరూబండి వెంకటేశ్వరావు, బొర్రా ఈశ్వరావు, మండలం ప్రధాన కార్యదర్శి మంద గెద్దయ్య మాజీ సర్పంచ్ నడింపల్లి ఉదయబాబు,జిల్లా అధికార ప్రతినిధి కాశీన జయనాథ్,చోల్లంగి సాయిబాబ .మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు నామడి తారక్, నియోజకవర్గం ఐటీడీపి అధ్యక్షులు కాట్రు శ్రీను బాబు .కారటం భాస్కరరావు, పోతుల బుజ్జి, పరమాట శరత్, రంకిరెడ్డి అబ్బులు.యనమదల వెంకటేశ్వరావు, నర్గన శ్రీనివాస్,తదితరులు నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక


తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# సజ్జలపై చర్యలు తీసుకోవాలి



టీడీపీ ఎమ్మెల్యేలు నలుగుర్ని జగన్ ఎన్నికోట్లకుకొన్నాడో. 2 ,3 ఏళ్లముందు నుంచే వాళ్లను ఎందుకు మేపాడో. వైసీపీ ఎమ్మెల్యేలను చంద్రబాబు కొన్నాడం టున్న సజ్జల చెప్పాలనీ మాజీ మంత్రి నక్కా ఆనందబాబు డిమాండ్ చేశారు. టిడిపి ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేలు ఎవరికి ఓటేశారో కనిపెట్టడానికి కోడింగ్ అమలుచేశామన్న సజ్జల వ్యాఖ్యల్ని సుమోటోగా స్వీకరించి, వైసీపీపై, జగన్మోహన్ రెడ్డిపై తక్షణమే కేంద్రఎన్నికలసంఘం చర్యలు తీసుకోవాలనీ కోరారు. ప్రభుత్వ ముఖ్యసలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వైసీపీఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ కు పాల్పడ్డారని. వారిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించాడు. దాంతోపాటు చంద్రబాబు వైసీపీ ఎమ్మెల్యేలను రూ.15కోట్లకు కొన్నాడ ని కూడా సిగ్గులేకుండా మాట్లాడాడు. ఎమ్మెల్యేలను కొనడానికి టీడీపీవద్ద జగన్ కు ఉన్నట్టు వేలకోట్ల అవినీతి సొమ్ము లేదు. క్విడ్ ప్రోకోలు. మనీలాండరింగ్‌లతో వచ్చిన లక్షలకోట్ల అవినీతిసొమ్ము టీడీపీకి లేదు. జగన్‌కు తన పార్టీ ఎమ్మెల్యేలపై నమ్మకంలేకనే అలా ఇతరుల్ని వారిపై పెత్తనానికి నియమించాడు. వైసీపీఎమ్మెల్యేలు ఓట్లు ఎవరికి వేశారో తెలిసేలా కోడింగ్ ఇచ్చినట్టు సజ్జల చెప్పడం ముమ్మాటికీ పెద్దనేరం. సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎమ్మెల్యేకోటా ఎమ్మెల్సీఎన్నికల్లో అలాంటి పద్ధతులు అనుసరించడం ముమ్మాటికీ రాజ్యాంగవిరుద్ధమే. జగన్, సజ్జలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రఎన్నికల సంఘంపై ఉంది. జగన్ రాజధానిని సర్వనాశనం చేస్తున్నా, తనకు ఓట్లేసిన వారిని కాదని, తాడికొండ ఎమ్మెల్యే శ్రీదేవి వైసీపీనే నమ్ముకుంది. దళిత మహిళ అనిచూడకుండా వైసీపీవాళ్లు ఆమెవెంటపడ్డారు. జగన్ అతని నీలిమీడియా శ్రీదేవిని దోషిగా చూపుతూ, తప్పుడుకథనాలు వండివార్చింది. వైసీపీఎమ్మెల్యేలు జగన్ పై ద్వేషంతో అంతరాత్మప్రబోధానుసారం ఓటేస్తే. దానికి సిగ్గుపడ కుండా, ఎమ్మెల్యేలు ఓట్లు ఎటుపడ్డాయో కనిపెట్టడానికి కోడింగ్ అమలుచేశామని చెబుతారా? కేంద్రఎన్నికల సంఘం తక్షణమే సజ్జల వ్యాఖ్యల్ని సుమోటోగా స్వీకరించి, కేసు నమోదుచేసి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై, జగన్మోహన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలన్నారు. శాసనసభ సాక్షిగా దళితక్రైస్తవులకు షెడ్యూల్ కులాలతో సమానహెూదా కల్పించే బిల్లుకు ఆమోదం తెలిపి, రాజ్యాంగసవరణ నిమిత్తం కేంద్రప్రభుత్వానికి పంపుతున్నట్టు జగన్ చెప్పా డని, దళితక్రైస్తవుల ఓట్లను దండుకోవడానికి, తల్లి, చెల్లి, బావకు బైబిల్ ఇచ్చిన జగన్, తానే మో హిందూమతాధిపతులు చుట్టూ తిరిగాడని, ముఖ్యమంత్రి అయినప్పటినుంచీ దళిత క్రైస్త వుల్ని తనకాలికింద తొక్కిపెట్టాడని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీమంత్రి నక్కా ఆనంద్ బాబు తెలిపారు.



బి టీ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రమంతా వాల్మీకులు, బోయలుంటే, జగన్ కేవలం 4జిల్లాల్లోని వారినేఎస్టీల్లో చేరుస్తూ తీర్మానంచేయడం ఏమిటి అని ప్రశ్నించారు. వాల్మీకులు, బోయలు ఏకమై తాడేపల్లి ప్యాలెస్ ను ముట్టడిస్తేనే, జగన్ కు వారిసత్తా ఏంటో తెలుస్తుందని ఆయన అన్నారు. "జగన్ నిన్న బోయ, వాల్మీకులను ఎస్టీల్లోచేర్చుతూ అసెంబ్లీలో ప్రకటించాడు. ఆరోగ్యం, వి ద్య సామాజిక ఆర్థికరంగాల్లో బోయ, వాల్మీకులు వెనుకబడి ఉన్నారని జగన్ చెప్పాడు. జగన్ మాటలు వింటే 'చెల్లికిపెళ్లి చేయాలి మళ్లీమళ్లీ' అన్నట్టుంది. వాల్మీకులు, బోయల్ని ఎస్టీల్లోచేర్చుతూ చంద్రబాబు నాయుడు 02-12-2017న అసెంబ్లీలో బిల్లుప్రవేశపెట్టాడు. తాను పాదయాత్రచేసినప్పుడు వారిసమస్యలు తెలుసుకున్నందుకే అలాచేస్తున్నట్టు ఆయ న చెప్పాడు. ఏకగ్రీవతీర్మానానికి ముందు క్షేత్రస్థాయి అధ్యయనంకోసం చంద్రబాబు, సత్యపాల్ కమిటీ వేశారు. సత్యపాల్ కమిటీతో పాటు, 5గురుసభ్యులతో మరోకమిటీ కూడావేశారు. రెండుకమిటీల నివేదికలపై అసెంబ్లీలోచర్చించిన తరువాతే, వాల్మీకులు, బోయలను ఎస్టీలు గా గుర్తిస్తూ చంద్రబాబునాయుడు బిల్లుతీసుకొచ్చారు. 05-08-2018న కేంద్రానికి దానికి సంబంధించిన పూర్తిసమాచారాన్ని కూడా చంద్రబాబు ప్రభుత్వం పంపించడం జరిగింది. స్వ యంగా ఆయనే ప్రధానమంత్రిని కలిసి, వాల్మీకులు, బోయలను ఎస్టీల్లోచేర్చాలని విజ్ఞప్తిచేశా రు. చంద్రబాబుకి వాల్మీకులు, బోయసామాజికవర్గంపై ఉన్న చిత్తశుద్ధికి ఆయనచేసిన పనులే నిదర్శనమన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

డ్వాక్రా మహిళలకు ఆసరా కాదు.. టోకరా ఇచ్చారు. ఇంట్లో పిల్లలందరికీ అమ్మఒడి అని.. ఒక్కరికే పరిమితం చేశారు. మాట తప్పడం.. మడమ తిప్పడం జగన్ నైజం. కరెంట్ బిల్లులు పెంచి రాష్ట్ర ప్రజలకు షాక్ ఇచ్చాడు. - బోండా ఉమా, మాజీ ఎమ్మెల్యే



# చంద్రబాబు ఫోటోకు క్షీరాభిషేకం



కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు ఫొటోకు క్షీరాభిషేకం నిర్వహించారు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ మహిళా అనురాధను ఓడించడానికి సైకో ముఖ్యమంత్రి ఎన్ని అడ్డదారులు తొక్కాలో అన్ని అడ్డదారులు తొక్కారు. తెలుగుదేశం పార్టీకి టెక్నికల్ గా 23 మంది సభ్యులు ఉన్నపటికీ 4గురు ఎమ్మెల్యే లను తనవైపు తిప్పుకుని ఈ ఎన్నికల్లో వారు తెలుగుదేశానికి ఓటు వేయకుండా చేసాడు. అంతేకాదు బీసీ మహిళా పంచుమర్తి అనురాధకు ఎవరు ఓటు వేయకూడదని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే లను సైతం భయపెట్టే ప్రయత్నం చేసాడు. ఎవరు ఎన్ని అనైతిక చర్యలు చేపట్టిన చెక్కు చెదరని తెలుగుదేశం పార్టీ నారా చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో ముందుకెళ్లడం జరిగింది. బీసీ మహిళను ఎన్నికల్లో ఎంపిక చేయడమే కాదు ఎట్టి పరిస్థితుల్లో ఆమెను గెలిపించాలని శాయశక్తులా ప్రయత్నించి అమరాధను తెలుగుదేశం పార్టీ నారా చంద్ర బాబు నాయుడు గారు గెలిపించి యావత్ బీసీల ఆత్మ గౌరవాన్ని కాపాడారు. పంచుమర్తి అనురాధ అతి చిన్న వయసులోనే విజయవాడ మేయర్ గా సేవలు అందించి మంచి పేరు తెచ్చు కున్నారు. జీసీ ల కోసం అనేక పోరాటాలు చేసారు. పార్టీకి అండగానిలిచారు. దీని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులూ ఆమెపై సామజిక మాధ్యమాల్లో ఫోటోలు మార్ఫింగ్ చేసి, వ్యక్తిగత జీవితాన్ని దూషిస్తూ పోస్టు పెట్టి మానసికంగా దెబ్బకొట్టాలని చూసారు. ఒక మహిళకు అది బీసీ ఆడపడుచుకు వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన గౌరవం ఇది. అందుకే తెలుగుదేశం పార్టీ బీసీ మహిళా గౌరవాన్ని కాపాడేవిధంగా ఆమెకు ఎమ్మెల్సీగా కాకుండా, గెలుపొందేల కృషి చేసి మరో సరి తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని నిరూపితమైందని కొల్లు రవీంద్ర స్పష్టం చేసారు.

# బీసీలకు న్యాయం చేసిన ఒకేఒక్క పార్టీ టిడిపి



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి వర్గానికి చెందిన పంచుమర్తి అనురాధ విజయానికి అండగా నిలిచినందుకు కృతజ్ఞతగా గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్న ఎన్టీఆర్, జ్యోతిరావు పూలె విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ అధికార పార్టీ నుంచి ఎన్నో అవమానాలు, వ్యతిరేకతలు, కష్టాలు ఎదుర్కొని పోరాడి గెలిచిన బిసి మహిళా ఎమ్మెల్సీగా గెలిచిన పంచుమర్తి అనురాధకు శుభాకాంక్షలు తెలియజేసారు. అతిచిన్న వయస్సులోనే విజయవాడ నగరానికి మేయర్‌గా ఎన్నికై ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. పాతికేళ్లుగా పార్టీనే అంటిపెట్టుకొని, పార్టీతోనే జీవితం అని చూపించి తెలుగుదేశం పార్టీతో బిసిలకు ఉండే అనుబంధాన్ని చాటి చెప్పారు. ప్రతిపక్షాలు చేసే ఆరోపణలను, విమర్శలను తన వాగ్ధాటితో తిప్పికొట్టి పార్టీ పునర్వైభవానికి కృషి చేసారు. సామాజిక మార్పుకోసం గతంలో అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తే.... చంద్రబాబు గారు బీసీ మహిళను కష్టకాలంలో గుర్తించి ఎమ్మెల్సీ గా గెలిపించారని కొనియాడారు. చట్టసభల్లో బిసిలకు న్యాయం చేసిన ఒకేఒక్క పార్టీ టీడీపీ అని గుర్తు చేశారు. బిసిలకు తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు గారు ఆదినుండి అండగా నిలుస్తూనే వున్నారు. ఇప్పుడు అసాధ్యమనుకున్న సమయంలోను తన రాజకీయ చాణక్యంతో అనురాధను గెలిపించి, చట్ట సభల్లో బిసిల గొంతు వినిపించేలా చేసేందుకు చంద్రబాబు కృషి అభినందనీయమన్నారు.

# గ్రూప్ 1 మెయిన్స్ గడువును పెంచాలి: వంశీకృష్ణ



గ్రూప్-1 మెయిన్స్ గడువును మరో 3 నెలలు పెంచాలని గుంటూరు జిల్లా తెలుగు విద్యార్థి అధ్యక్షులు మన్నవ వంశీకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యావ్యవస్థపై నారా లోకేష్ గారు చేసిన ప్రతి పోరాటం ఫలితాన్ని ఇచ్చింది గతంలో కోవిడ్ సమయంలోనూ టెన్త్ మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు బోర్డు ఎగ్జామ్స్ విషయంలో నారా లోకేష్ గారు మరియు తెలుగు విద్యార్థి తరపున మేము పోరాటం చేసాం. ఈరోజు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన గ్రూప్-1 మెయిన్ ఎగ్జామ్స్ కు అతి తక్కువ సమయంలో నిర్వహించడం వల్ల ఎవరికి ఉపయోగం లేకుండా పోయే అవకాశం ఉంది ఈ గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్ కనీసం మూడు నెలల్లో తర్వాత నిర్వహించాల్సిందిగా ఈ ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తా ఉన్నాం. జగన్మోహన్ రెడ్డి నువ్వు అధికారంలోకి రాకముందు అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం రెండు లక్షల 30 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్నావు దాదాపుగా ఇప్పుడు నాలుగు సంవత్సరాలు అవుతుంది ఇంతవరకు జాబ్ క్యాలెండర్ అనే మాట లేదు. యువ భేరిలో విద్యార్థులకు హామీ ఇచ్చిన ప్రత్యేక హెూదా సాధన ప్రణాళికను తెలియజేయవలసిందిగా కోరు చున్నాము. ఈ కార్యక్రమంలో తెలుగు విద్యార్థి గుంటూరు జిల్లా పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు ధర్మతేజ, తెలుగు విద్యార్థి తూర్పు నియోజకవర్గం అధ్యక్షులు నరేంద్ర, తెలుగు విద్యార్థి ప్రచార కార్యదర్శి కన్నదారి హరీష్, ప్రశాంత్, ప్రతాప్, సాయి పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజూ ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## బార్ షాపులకు లేని ఆంక్షలు హలీమ్ సెంటర్లకా? - మన్నవ మోహనకృష్ణ



గుంటూరు నగరంలోని హలీం సెంటర్ల పై ఆంక్షలు విధించడం పై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహన కృష్ణ మండిపడ్డారు. కరోనా సమయంలో కూడా లేని ఆంక్షలు హలీమ్ సెంటర్లపై పెడుతున్నారని రాత్రి 10 గంటలు దాటితే హలీమ్ సెంటర్లు మూసివేయాలని ఇక్కడ కూర్చుని తినడానికి వీలు లేదని ఆంక్షలు పెట్టటం దారుణం అని అన్నారు. అర్ధరాత్రి వరకు ఉండే బార్ షాపులకు లేని ఆంక్షలు ముస్లిం సోదరులు ఎంతో ప్రతేకంగా రంజాన్ మాసంలో ఉపవాసం అయ్యాక తినే హలీమ్ సెంటర్ల మీద మాత్రమేనా అని మోహన కృష్ణ అన్నారు. ముస్లిం సోదరులకు ఎంతో ప్రతేకమైన హలీమ్ ను ఈ వైసీపీ ప్రభుత్వం దూరం చేస్తుండటంతో ఎంతో ఖర్చుతో తయారు చేసిన హలీంను ఎం చేయాలో తెలియక హలీం సెంటర్ల వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోతున్నారని మన్నవ మోహన కృష్ణ అన్నారు. మద్యం బార్ షాపుల మీద ఉన్నంత శ్రద్ధ, ముస్లిం సోదరుల మీద, మైనారిటీల మనోభావాల మీద లేదని మోహన కృష్ణ అన్నారు.మైనారిటీల మనోభావాలను దెబ్బతీయటం సరికాదని ఇలా నియంతలా వ్యవహరిస్తూ ఆంక్షలు పెడుతూ ముస్లింల మనోభావాలను దెబ్బతీయడం వైసీపీ ప్రభుత్వ నియంతృత్వానికి పరాకాష్ట అని మోహన కృష్ణ అన్నారు. ఇకనైనా హలీమ్ సెంటర్లకు రాత్రి 12 గంటల వరకు వెసలుబాటు కలిపించి ముస్లింల మనోభవాలను కాపాడాలని మన్నవ మోహన కృష్ణ డిమాండ్ చేసారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో 'బీసీ'ల విజయానికి అండగా నిలిచినందుకు కృతజ్ఞతగా పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు చిత్రపటానికి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు బీసీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాలాభిషేకాలు నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



"చంద్రబాబు హయాంలో ప్రతి డ్వాక్రా మహిళకు రూ.20వేల ఆర్థికసాయం అందింది. జగన్ వచ్చాక ఈ 4ఏళ్లలో ఎందరు మహిళలకు ఎంత ఆర్థిక సాయం చేశాడో దేవుడికే తెలియాలి. మహిళలు ఇప్పటికైనా కళ్ళు తెరవాలి.

- మాలేపాటి సుబ్బనాయుడు,కావలి నియోజకవర్గ ఇంచార్జ్

## ప్రజా చైతన్యయాత్రను విజయవంతం చేయాలి

### మార్కాపురం టిడిపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



ప్రజా చైతన్యయాత్ర పేరుతో చేపట్టబోయే పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మార్కాపురం తెదేపా మాజీ ఎమ్మెల్యే , నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి ప్రెస్ మీట్ లో కోరారు. ఈ ప్రాంత వాసుల చిరకాల వాంఛ వెలిగొండ ప్రాజెక్ట్, మార్కాపురం ప్రత్యేక జిల్లా అన్నారు. ఈ రెండింటినీ ఈ వైకాపా నాయకులు నిర్లక్ష్యం చేశారన్నారు. తాము ఈ రెండింటినీ కాంక్షిస్తూ రేపటి నుంచి కొనకనమిట్ల మండలంలోని వెలుగొండ శ్రీ వేంకటేశ్వర స్వామి వద్ద ప్రత్యేక పూజల తర్వాత పాదయాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు. 20 రోజుల పాటు కొనసాగే ఈ యాత్ర కొనకన మిట్ల, తర్లుపాడు, మార్కాపురం మండలా లోని పలు గ్రామాల్లో ఉంటుందని చివరి రోజు మార్కాపురం శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ముగుస్తుందని నాయకులు తెలిపారు. ఈ పాదయాత్రలో మొదటి రోజు కొండపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి పాల్గొంటారని నారాయణరెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఈ వైకాపా ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు పై చేస్తున్న నిర్లక్ష్య ధోరణిని ప్రజలకు తెలియజేయనున్నట్లు వెల్లడించారు. పశ్చిమ ప్రాంతాన్ని జిల్లా కాకుండా అడ్డుకున్న ఘనత ఈ వైకాపా నాయకులదేనన్నారు. ఈ ప్రాంతానికి వెలిగొండ ప్రాజెక్టు మరియు మార్కాపురం జిల్లా ఎంత అవసరం ఉందో ఈ పాదయాత్ర ద్వారా ప్రజలకు తెలియ పరుస్తామని తెలిపారు. అత్యధిక ఓట్లేసి గెలిపించిన ఇక్కడి ప్రజలను ప్రస్తుత నాయకులు వారిని ఎలా మోసం చేస్తున్నారో అందరూ గమనిస్తున్నారన్నారు. రేపు చేపట్టబోయే ఉద్యమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతామని నారాయణరెడ్డి అన్నారు.ఈ ప్రెస్ మీట్ లో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు తోపుడుబండ్లు పంపిణీ




నగరంలోని దామచర్ల జనార్ధన్ నివాసం నందు డిజేఆర్ ట్రస్టు ద్వారా వారి కుటుంబ సభ్యులైనా తల్లి దామచర్ల రత్తమ్మ, సతీమణి నాగ సత్యలత చేతుల 10మంది పేద ప్రజలకు సుమారుగా 1.50లక్షల విలువ గల తోపుడు బండ్లను పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్బంగా జనార్ధన్ మాట్లాడుతూ పేదవాళ్ళకి తోపుడు బండ్లు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని, ఒంగోలు నగరంలో డిజేఆర్ ట్రస్టు ద్వారా మరింత మంది పేదలకు సహాయం చేయుటకు ట్రస్ట్ సభ్యులు ముందుకు రావడం వారికి నిజంగా మనసుపూర్తిగా అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, పావులూరి వెంకటేశ్వరెడ్డి, కార్పొరేటర్స్ దాచర్ల రావణయ్య, టి. రవితేజ, అంబూరి శ్రీను,ట్రస్ట్ సభ్యులు నిడమానూరి పావని, షైక్ అరిఫా, పెద్దిశెట్టి వరలక్ష్మి,బెజవాడ మురళి, కుర్రా అయ్యప్ప,మలినేని కోటేశ్వరరావు,కోటపూరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు..

## వైసిపి అధికారంలో అభివృద్ధి శూన్యం : రమేష్‌కుమార్ రెడ్డి



వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న తూముకుంటా గ్రామానికి చేసింది ఏమి లేదని రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ చూసిన త్రాగినీటి సమస్యలు ఉన్నాయని, సోలార్‌లో భూములు కోల్పోయిన వారికి ,నిరుద్యోగులకు, కుటుంబానికి లక్ష రూపాయలు ఇస్తామని హామీలు ఇచ్చి సాకులపేరుతో నాలుగు సంవత్సరాలు పూర్తిఅవుతున్న నష్టపరిహారం చెల్లించలేదని, ఆ ప్రస్తావనే తీసుకురాలేదన్నారు. సోలార్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు పదివేల రూపాయలుజీతాలు ఇవ్వడం దారుణం అన్నారు. స్థానిక యువకులకే సోలార్‌లో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. శనివారం నాడు తూముకుంట పంచాయితీలో బలిజపల్లె, నాయునివారిపల్లె ,మదార్ సాబ్ పల్లె ,కొత్తపల్లె ,అవులవాండ్లపల్లె ,మారికుంటపల్లె, నాగిరెడ్డి పల్లె ,ప్రకాష్ నగర్ కాలని ,బత్తిననవాండ్లపల్లె ,దిగువమూల ,పాటిరెడ్డిగారిపల్లె ,తూముకుంట హరిజనవాడ, లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ,రచ్చబండ కార్యక్రమం ఇంటి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

## దళిత డాక్టర్ దారుణహత్య అమానుషం : ఎం ఎస్ రాజు



కడప పశుసంవర్ధక శాఖలోని వెటర్నరీ పాలి క్లినిక్ లో డిప్యూటీ డైరెక్టర్ గా పని చేస్తున్న డాక్టర్ అచ్చన్న దారుణ హత్యకు గురికావడం విస్మయం కలిగిస్తోందని టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దళితులపై దాడులు, బెదిరింపులు, హత్యలు పెరిగిపోయాయన్నారు. ఈనెల 12వ తేదీన తన తండ్రి అదృశ్యమయ్యాడని తన కుమారుడు క్లింటన్ చక్రవర్తి కడప వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఉపయోగం లేకుండా పోయింది. తమ తండ్రి పనిచేస్తున్న కార్యాలయంలో పై అధికారులు కులం పేరుతో దూషించి శాఖాపరమైన ఇబ్బందులు కలిగించి మానసికంగా వేధించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిన్న కడప జిల్లా రాయచోటి గువ్వల చెరువు ఘాట్ లో డాక్టర్ అచ్చన్న మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో గుర్తిచడం జరిగింది. అయితే రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్ర కుమార్ ప్రోద్బలంతో కడప పశు సంవర్ధక శాఖ ఎఫ్‌పీసీ డైరెక్టర్‌గా పని చేస్తున్న శారద, మరో డిప్యూటీ డైరెక్టర్ బెనర్జీ, మరో ఇద్దరు కలసి హత్య చేయించారనే అనుమానాలు ఉన్నాయి. డాక్టర్ అచ్చన్న దళితుడవడమే ఆయన చేసిన తప్పా. జగన్ ప్రభుత్వానికి ఉద్యోగులంటే లెక్కలేదు. అందులోను దళిత ఉద్యోగులంటే మరీ చిన్నచూపు. అందుకే రాష్ట్రంలో దళితులు దారుణంగా హత్యలకు గురౌతున్నారు. హత్యకు కుట్రపన్నారని అనుమాలు ఉన్న రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్ర కుమార్ పై చర్యలు తీసుకోవాలి. సాక్షాత్తు సీఎం సొంత జిల్లా కడప జిల్లాలోనే దళితులకు రక్షణ కరువైంది. విశాఖపట్నంలో దళిత డాక్టర్ సుధాకర్ మృతి ఘటన మరువక ముందే సీఎం సొంత జిల్లాలో మరో దళిత డాక్టర్ హత్యకు గురికావడం దారుణమన్నారు.

## విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న

### మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వలవల బాబ్జి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా జోన్ -2, ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల ఇన్చార్జ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ,మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లారావుకి ఘన స్వాగతం పలికి,శాలువతో సత్కరించి,పూలమాల వేసి సన్మానించారు. ఈ సమావేశంలో పుల్లారావు మాట్లాడుతూ ఇప్పటివరకు జగన్మోహన్ రెడ్డి చదువుకున్నటువంటి విద్యార్థులకు ,నిరుద్యోగులకు అన్యాయం చేశారు. అందుకనే ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మూడు స్థానాల్లోనూ గెలిచిందని. వారికి చంద్రబాబు నాయుడు న్యాయంచేస్తారని గెలిపించారని అన్నారు. శాసనసభ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేలు సైతం తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్క నియోజకవర్గంలో ఇదేం కర్మ కార్యక్రమాలు, ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేయాలనీ అన్నారు. నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర వల్ల జగన్మోహన్ రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని పుల్లారావు అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలి కానీ వారి మీరు వీరు వీరు మీద వారు చెప్పుకోవటం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ,ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరంజనేయులు, తణుకు ఇంచార్జ్ రాధాకృష్ణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఏపీలో వాల్మీకులను మూడు ముక్కలు చేసి రాజకీయంగా లబ్ధిపొందేందుకు జగన కుట్ర పన్నుతున్నాడు. రాయలసీమలోని వాల్మీకులను మాత్రమే ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేయడం దుర్మార్గం. - కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రి

## రాష్ట్రాన్ని బాగుపరచాలనే ఆలోచన వైసిపికి లేదు: భూమా



మన రాష్ట్రం తప్పుదోవ పడుతుందని, రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని, రాష్ట్రం బాగుపడాలనే ఆలోచనతోనే మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను గెలిపించిన గ్రాడ్యుయేట్ ఓటర్స్‌కు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ధన్యవాదాలు తెలిపారు. యువతకు ఉద్యోగాలు లేక పక్క ప్రాంతాలకు వెళ్లి కూలి పనులు చేసుకొనే స్థాయికి ఈ రాష్ట్ర ప్రభుత్వం దిగదార్చిందని అఖిలప్రియ మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి పైన ఉన్న కేసులను ఎలా తప్పించుకోవాలి, వైసిపి నాయకులు ఎమ్మెల్యేలు చేసే అరాచకాలు ఎలా కప్పి పెట్టాలా, వీటి కోసమే అధికారంలోకి వచ్చినట్లు ఉంది కానీ ప్రజల సమస్యలు ప్రజలకు సేవ చేయాలని మన రాష్ట్రాన్ని బాగుపరచలనే ఆలోచన ఎక్కడ కూడా ఈ ప్రభుత్వానికి లేదని అన్నారు. ప్రభుత్వం వచ్చిన రోజు నుంచి కక్ష రాజకీయాలు, కమర్షియల్ రాజకీయాలు తప్ప ప్రజలకు మేలు చేసే విధంగా రాజకీయాలు చేయడం లేదని అన్నారు. ఎవరు అడగని మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి గొడవలు పెట్టి ఆ గొడవల వల్ల లబ్ధి పొందాలని నీచ రాజకీయాలు చేస్తుంది ఈ ప్రభుత్వం. దారిలో ఎవరైనా ఎమ్మెల్యేలు కనబడితే జగన్ మోహన్ రెడ్డి గారు ఆ ఎమ్మెల్యేలను కూడా గుర్తుపట్టలేని పరిస్థితి, ఎమ్మెల్యేలు జగన్ మోహన్ రెడ్డి గారితో ఫోటో దిగితే చాలు అనే స్థితికి ఎమ్మెల్యేలు వచ్చారని అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం లో అకాల వర్షంతో వడగళ్ల వర్షం పడి రైతులు నష్టపోతే రైతులను ఆదుకోవాలని మేము డిమాండ్ చేస్తే ఆళ్లగడ్డ ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి గారితో ఒక ఫోటో దిగి ఫోటోకు ఫోజులు ఇచ్చారు కానీ రైతుల సమస్యలను ఎక్కడ పట్టించుకోలేదు అని మండిపడ్డారు.

## అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి



టిడిపి జాతియ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, వారి కుటుంబ సభ్యుల పైన అసభ్య పదజాలంతో ప్రజా యాప్ లో పోస్టులు పెట్టిన వ్యక్తి పైన చర్యలు తీసుకోవాలని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రజా యాప్ నందు "చంద్రబాబు కు రంకు మొగుడు" అన్న యూజర్ నేమ్ తో వైసిసి పేటీఎం బ్యాచ్ వారం రోజులుగా టిడిపి అగ్ర నాయకత్వంపై అసభ్యకరమైన, అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ ఉపయోగిస్తూ వారి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా పోస్టులు పెడుతున్నాడని, రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా హిందూ ముస్లిం ఐక్యత దెబ్బతీసే విధంగా, మతాల మధ్య చిచ్చు రేపే విధంగా పోస్టులు పెట్టిన వ్యక్తి పైన, సరైన మానిటరింగ్ చేయని సదర్ యాప్ నిర్వహకులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కడప జిల్లా ఎస్పీ కార్యాలయంలో సైబర్ క్రైమ్ విభాగం పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ ఇన్చార్జి శ్రీనివాసులు, 44వ డివిజన్ ఇంచార్జ్ పటం పఠాన్ ఖాజా, 46వ డివిజన్ ఇంచార్జ్ భరత్ కుమార్,అనిల్ పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమ ప్రదాత చంద్రబాబు: అబిద్ షేక్



మైనార్టీ సంక్షేమ ప్రదాత చంద్రబాబు నాయుడు అని మైనర్టి నేత ఐ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబిద్ షేక్ అన్నారు. గడిచిన 3. 5 ఏళ్లలో మైనార్టీల సంక్షేమానికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం 22 వేలు ఖర్చు పెట్టింది అని ఉప ముఖ్యమంత్రి మైనార్టీ శాఖ మంత్రి అంజాద్ బాషా ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని మైనార్టీ నాయకులు ఐటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబిద్ షేక్ పేర్కొన్నారు. గత టీడిపి హయాంలో రంజాన్ తోఫా, దుల్హన్ పథకం కింద పేద ముస్లీం ఆడపిల్లలకు 50 వేల ఆర్థిక సహాయం, విదేశీ విద్యా ద్వార 15 లక్షాల ఆర్థిక సహాయం, దుకన్ మకన్ పథకం, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వార లక్ష రూపాయల సబ్సిడి తో 2లక్షల వరకు ఋణాలు, ఇమామ్ మౌజన్ లకు గౌరవ వేతనాలు, హజ్ యాత్రకు ప్రభుత్వ సహకారం, కడపలో హజ్ హౌస్ నిర్మాణం, ముస్లీం పారిశ్రామిక వేత్తల కు ఎపి ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వార ఆర్థిక సహాయం. ఇంతే కాక వాహన ఋణాలు, ఎన్టీఆర్ స్వగృహ కింద 18% గృహాలు ముస్లీం లకు కేటాయించడం జరిగింది. కానీ మీ పాలన లో నంద్యాల అబ్దుల్ సలాం బలవన్మరణం దగ్గర నుండి తాడిపత్రి లో ఆరుబయట నిద్రిస్తున్న మహిళల పై పెట్రోల్ పోసి నిప్పు పెట్టడం, మిస్బా ఆత్మహత్య, మదనపల్లి లో మైనార్టీ యువకుల పై అక్రమ కేసులు... తాడిపత్రి లో వైస్ చైర్మన్ అబ్దుల్ రహీమ్ గారి పై దాడి, కౌన్సిలర్స్ రేష్మా పర్వీన్, షేక్ష వలి పై దాడులు... బెదిరింపులు పర్వం.... ఇవ్వని వైసిపి ప్రభుత్వం అధికారం వచ్చినప్పటి నుండి మైనార్టీల పై జరుగుతున్న అకృత్యాలు.... రాబోయే రోజుల్లో మైనార్టీలు ఏ విధంగా మోసపోయారో గుర్తించుకొని వైఎస్సార్సీపీ కి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.



పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లి నందు నారా లోకేష్ యువగళం బహిరంగసభ స్థలాన్ని పరిశీలించిన శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బి కే పార్థసారథి తదితరులు

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయుకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



## గ్రూప్ 1 మెయిన్స్ గడువు పెంచాలి

పార్లమెంటరీ పార్టీ టిఎన్ఎస్ఎఫ్ సమావేశం 80 ఫీట్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూప్-1 మెయిన్స్ గడువు మరో 3 నెలలు పెంచాలి. తక్కువ గడువుపై అభ్యర్థుల ఆందోళనని అర్థం చేసుకోవాలి, నాలుగేళ్ల తరువాత ఇచ్చిన నోటిఫికేషన్లో ప్రిపరేషన్ గడువులో అన్యాయం, మరో 90 రోజులు అదనపు గడువు కేటాయించాలని అన్నారు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు అధికారంలోకి వస్తే ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి . సీఎం అయ్యాక ఆ మాటే మరిచిపోయారు. కనుక నాలుగు జాబు క్యాలెండర్లతో పాటుగా ఐదో ఏడాది జాబు క్యాలెండర్ కలిపి ఉన్న ఖాళీలు అన్నీ కూడా భర్తీ చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాము. యువభేరిలో , విద్యార్థులకు హామీ ఇచ్చిన ప్రత్యేక హెూదా సాధన ప్రణాళికను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.



## పల్లె పల్లెకు ఎన్టీఆర్ ఆరోగ్య రథం

హిందూపురం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గారు తన సొంత నిధులతో ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవిని సేవలో భాగంగా ఈ రోజు హిందూపురం మునిసిపల్ 28 వ వార్డు నందు నేతాజీ మునిసిపల్ ఉన్నత పాఠశాల కోట ఏరియా నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఇంఛార్జి శివ కుమార్,క్లస్టర్ ఇంఛార్జి రాఘవేంద్ర , మాజీ వైస్ చైర్మన్ జెపికె రాము, ఐటీడిపి అసెంబ్లీ అధ్యక్షుడు సయ్యద్ నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



లేపాక్షి మండలంలోని మానేంపల్లిలో ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికలలో 23 ఓట్లతో టీడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల కన్వీనర్ ఇ.జయప్ప తదితరులు

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/



అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ వైసీపీ పాలనలో గంజాయి ప్రదేశ్ అయ్యింది. బడిలో, గుడిలో గంజాయితో రాష్ట్రం పరువు మంటగలిసి పోయింది. చివరికి ప్రపంచ ప్రఖ్యాత హిందూ ధార్మిక క్షేత్రం తిరుమలలో గంజాయి గుప్పుమంటోంది. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## అరాచక పాలనకు చరమగీతం



రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజలు అంటున్నారని గజపతినగరం మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. శనివారం గజపతి నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో నీతి నిజాయితీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. ఈ మేరకు వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యపడుతుందని ప్రజలు నమ్మకంతో ఉన్నారని చెప్పారు. జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం మోసం చేయడంతో నిరుద్యోగం పెరిగిపోయింది అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో మాదకద్రవ్యాల వినియోగం పెరిగినందుకు ఆందోళన వ్యక్తం చేశారు. భూదందాలు, ఇసుక మాఫియా కొనసాగుతున్నందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు అట్టాడ లక్ష్మనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్ధరాజు రాంజీ, గుంట్రోతు గోవింద, రుంకాన అరుణ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం



శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం, పెనుకొండ పట్టణం, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బి కే పార్థసారథి ఆధ్వర్యంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు రామమోహన్ చౌదరి, జిల్లా యాదవ సాధికార జిల్లా కన్వీనర్ కేశవయ్య, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర చౌదరి, రామలింగ, లక్ష్మినారాయణ రెడ్డి, సర్పంచ్లు శ్రీనివాసులు, నాగరాజు, సిద్దయ్య, వార్డ్ కౌన్సిలర్ సప్తగిరి, వెంకటగిరి పాళ్యం శ్రీనివాసులు, కన్నా స్వామి, బాబుల్ రెడ్డి, తోటగెరి శ్రీనివాసులు, నరేంద్ర, నారాయణ నాయక్, దోని లక్ష్మినారాయణ, శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పెనుకొండ పట్టణంలోని కె. కన్వేన్షన్ హాల్ లో యువగళం పాదయాత్ర బృందానికి వసతి సదుపాయాలను పరిశీలించారు.

## భూమి రెడ్డి గెలుపు ప్రజల్లో మార్పుకు నాంది



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి గెలుపొందడంతో, మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నేతలు శనివారం స్థానిక సోమప్ప సర్కిల్ నందు పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలో భారీ విజయోత్సవ స్కూటర్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ, జగన్ సర్కారు యువతను ఎన్నో ప్రలోభాలకు గురిచేసినా నిరుద్యోగ పట్టభద్రులు లెక్కచేయకుండా వైసీపీని చీకొట్టారని ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు 2024 సాధారణ ఎన్నికలకు ప్రజలు మార్పుకు నాంది పలికిందన్నారు. జగన్ సర్కారును ప్రజలు నమ్మే స్థితిలో లేరని నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఈ ఎన్నికల ఫలితాలను చూస్తుంటే, అధికార వైసీపీ మూడు ముక్కలాటను 108 నియోజకవర్గాల పరిధిలోని పట్టభద్రులు తిరస్కరించారని పేర్కొన్నారు.

రాజధాని పేరుతో ముఖ్యమంత్రి జగన్ విశాఖలో చేసిన విధ్వంసంను, నాలుగేళ్ల పాలనను గుర్తుచేసుకొని రాష్ట్రాన్ని చంద్రబాబు మాత్రమే కాపాడగలరని గుర్తించి పట్టభద్రులు గెలిపించారని తెలిపారు. పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసిన నిరుద్యోగ పట్టభద్రులకు, ఉద్యోగ పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మునిసిపల్ మాజీ కౌన్సిలర్ మాచాని శివకుమార్, ముగతి వీరారెడ్డి, ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, బనవాసి నరేంద్ర రెడ్డి, పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు మదిరే పీర్ బాషా, గొర బాషా, మహబూబ్ బాషా, మేటి వలి భాష, ఆఫ్ఘన్ వలిబాషా, పట్టణ టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా అర్చ్ ఉసేని, సప్లయర్స్ బంగారప్ప, దర్జీ మోషన్న, కంపాడు చిన్న రంగన్న, మాల మునిస్వామి, జాలవాడి ఏసన్న, ఎమ్మిగనూరు మండలం, కె. తిమ్మాపురం గ్రామ నాయకులు ఉప్పర చిన్న వీరేష్, బిటీ చిన్న హనుమంతు, బలిజ వీరేష్, కాల్వ రంగన్న, ఈడిగ నరసప్ప గౌడ్, మల్లేష్, పార్లపల్లి గ్రామ టిడిపి నాయకులు పాపారాయుడు, వడ్డే ఉరుకుందు, లక్ష్మన్న, గుడికల్లు గ్రామ టిడిపి నాయకులు కోలంట్ల నాగరాజు, నడుపులయ్య, శీను, వెంకటేష్, రామకృష్ణ, పెద్ద నల్లయ్య పాల్గొన్నారు.

## ఉపవాస దీక్షలు జరుపుకోవాలి



ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలను జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే జీవీ. జయనాగేశ్వర రెడ్డి సూచించారు. కల్కి అవతార్ ప్రవక్త మహమ్మద్ సల్లెల్లాహు అలైహివసల్లమ్ పుస్తకాన్ని శనివారం ఆయన ఎమ్మిగనూరు పట్టణంలో విడుదల చేశారు. ఉసేనాబ్, తురేగల్ నజీర్, బడేసాబ్, ఖాశింవలి, సలాం పాల్గొన్నారు.

## గిరిధర్ రెడ్డి పార్టీలోకి రావడం శుభ పరిణామం

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సేవాదల్ రాష్ట్ర అధ్యక్షుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లాంటి ప్రజాదరణ కలిగిన నాయకుడు పార్టీలోకి రావడం శుభపరిణామమని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తాడేపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు

## ఎమ్మెల్సీల గెలుపు మార్పునకు పిలుపు



ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పంచుమర్తి అనురాధ విజయం సాధించిన సందర్భంగా కురుపాం నియోజకవర్గ గరుగుబిల్లి మండలం ఖడ్గవలస జంక్షన్లో మండల టిడిపి అధ్యక్షుడు అక్కేన మధుసూదన్ రావు, అరకు పార్లమెంటు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ఎంపీటీసీ లు మరడాన సింహాచలం నాయుడు, యామల శ్రీనివాసరావు, నియోజకవర్గ బి. సి సెల్ అధ్యక్షులు గంగాధర నాయుడు, యువత అధ్యక్షులు జగదీష్, మరదాన కృష్ణమనాయుడు, మండలంలో గల కార్యకర్తలు నడుమ సంబరాలు జరుపుకున్నారు.

## రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుంది - మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

శ్రీకాకుళం టీడీపీ కార్యాలయంలో నాలుగు ఎమ్మెల్సీలు గెలిచిన శుభ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి టీడీపీ జిల్లా నాయకులు శనివారం పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాజకీయ రాజ్యాన్నత కల్పించడం జరిగింది అని స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పాలన సైతం బీసీల ఆర్థిక లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో టిడిపి తప్పనిసరిగా విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర టిడిపి అధ్యక్షులు మాదారపు వెంకటేష్, నగర బీసీ అధ్యక్షులు ఉంగటి రమణ, గార మండలం తెలుగుయువత అధ్యక్షులు మల్ల నర్సింగ్ రావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు పట్నాల పార్వతీశం, రాష్ట్ర తెలుకుల సాధికార కమిటీ సభ్యులు వెంకటరామరాజు, నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు సిరిపురం హరి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి సర్కార్‌కు కాగ్ అక్షింతలు

ముగిసిన ఆర్థిక సంవత్సరం(2022 మార్చి 31తో)లో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్థితిగతులపై కాగ్ రూపొందించిన ఆడిట్ నివేదిక ఆందోళన కలిగించే విధంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గ్రాంటు రూ.6,356 కోట్లు మురిగిపోయాయని కాగ్ తన నివేదికలో పేర్కొన్న అంశం ఆశ్చర్యం కలిగించే విధంగా ఉంది. ఆర్థిక పరిస్థితులు బాగా లేవు కనీసం ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలు ఇచ్చే పరిస్థితిలో లేని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మురగపెట్టిందన్నది ప్రశ్నార్థకంగానే చెప్పాలి. ఏరోజుకారోజు అప్పులు చేయనిదే గడవనీ పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది. అందుకే బటన్ నొక్కుడు కార్యక్రమాల కోసం అందిన చోటల్లా అధిక వడ్డీ రేట్లకు సైతం అప్పులు చేస్తున్నది. గతేడాదితో పోలిస్తే చెల్లించాల్సిన రుణాలు రూ.24,257 కోట్లు పెరిగాయనీ నివేదికలో పేర్కొన్న అంశాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి, అప్పులు చేస్తున్న విధానానికి అద్దం పడుతోంది. బడ్జెట్‌యేతర రుణాలు రూ.1,18,394 కోట్లుగా ఉన్నాయని చెప్పిన విషయాలను పరిశీలిస్తే రాష్ట్ర ప్రభుత్వం రోజురోజుకి అప్పుల ఊబిలో ఇరుక్కుపోతుందన్న విషయం నిజమేనన్నది తేల్చి చెబుతుంది. డిస్కంలు, జల విద్యుత్ ప్రాజెక్టులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.17,804 కోట్లకు చేరాయి. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఆయా సంస్థలు కుదేలు అవుతున్నాయి. వివిధ బకాయిలను బడ్జెట్‌లో ప్రభుత్వం చూపక పోవడం గమనిస్తే ప్రభుత్వం పరిస్థితిని దాస్తుందన్న విషయం తేటతెల్లమవుతోంది.ఈ విషయాలు బడ్జెట్లో ఎందుకు చూపడం లేదన్నది అర్థం కావడం లేదు. బడ్జెట్‌లో చూపక, అసెంబ్లీలో సభ్యులు అడియో ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వలేక ప్రభుత్వం ఇరకాటంలో పడిపోతున్నది. 2021-22 ఆర్థిక ఏడాదిలో జీఎస్డీపీ వృద్ధిరేటు 18.47 శాతంగా పేర్కొనడం సందేహాలకు తావిస్తోంది. రూ.688 కోట్ల రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయంగా చూపడం నిజమేనా అనిపిస్తోంది. వైఎస్సార్ గృహవసతి పథకాన్ని మూలధన వ్యయంగా చూపటం ఆశ్చర్యం కలిగిస్తోంది. గృహవసతి పథకాన్ని రెవెన్యూ వ్యయంగా చూపాల్సి ఉంది. ఆ మాత్రం కూడా ఆర్థిక శాఖ అవగాహన లేదా అన్నది వింత చేష్ట లాగా ఉంది. బడ్జెట్‌లో చూపని అదనపు రుణాలు పరిమితి ఎప్పుడో దాటిపోయింది. ఆ పరిమితి పెంపు కోసమే రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు ఢిల్లీ చుట్టూ ఎప్పుడూ తిరుగుతూనే ఉంటారు. పలు కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా రూ.3,540 కోట్లు విడుదల చేయలేదని కాగ్ తన నివేదికలు నిష్ఠూరమాడింది. రాష్ట్ర వాటా విడుదల కాక కేంద్రం తన వాటా ఇవ్వకపోవడంతో పలు ప్రాజెక్టులు మూలనపడ్డాయి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో మూలధన వ్యయం తక్కువ - మూలధన వ్యయం తక్కువతో దీర్ఘకాల ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని, భవిష్యత్తులో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉండబోతుందన్నదన్నది ఆందోళన కలిగించే విషయం. 2021-22 ఆర్థిక ఏడాదికి రాష్ట్ర అప్పులు రూ.3,72,503 కోట్లు. ఆ అప్పుల్లో కూడా 90 శాతం రుణాలు 13.99 శాతం వడ్డీతో తీసుకున్నవేనన్న నివేదికలోని అంశాలను పరిశీలిస్తే ఎంత అధిక వడ్డీలకు రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తున్నదో అవగతమవుతోంది. 2019 నుంచి 2022 వరకు అంతర్గత రుణాలు 77.54 శాతం మేర పెరిగాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. గత ఐదేళ్లలో తలసరి రుణం 61 శాతం మేర పెరిగింది. బడ్జెట్‌యేతర రుణాలు కలిపితే తలసరి రుణభారం రూ.92,797 పెరిగిందన్న విషయం తీవ్ర ఆందోళనక కలిగించే అంశం. చెల్లించవలసిన రూ.1,29,817 కోట్ల అప్పులు ఎలా తీరుస్తారో వివరణ లేదు.

# బాబు సునామీలో జగన్ కోట కూలడం ఖాయం !

రాష్ట్ర రాజకీయాలలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. టీడిపి సంచలన విజయాలను స్వంతం చేసుకుంటున్నది. తాను 30 ఏళ్ల ముఖ్య మంత్రిగా ఉంటానని అంటున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి ముఖం దాచుకోవలసి వస్తున్నది. పోలీసులు, వాలంటీర్లు, దొంగ ఓట్లు, దౌర్జన్యాలు, ప్రలోభాలు ప్రజల తిరుగుబాటు ముందు పని చేయలేదు. నమ్ముకున్న కులాలు, ప్రాంతం నుంచే మార్పు మొదలయ్యింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కంచుకోట లాంటి రాయల సీమ బద్దలయ్యింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పశ్చిమ రాయల సీమలో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, తూర్పు రాయల సీమలో డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ విజయ ఢంకా మోగించారు. విశాఖపట్నంలో రాజధాని ఏర్పాటు చేస్తామని జగన్ ఏమార్చడానికి ప్రయత్నించినా అక్కడి పట్టభద్రులు తగిన బుద్ధి చెప్పారు. ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం పట్టభద్రుల నియోజక వర్గంలో టీడిపి అభ్యర్థి చిరంజీవి రావు అధిక మెజారిటీ సాధించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పచమర్తి అనురాధ విజయం వైకాపా కోటలో ప్రకంపనలు సృష్టించింది. టీడిపి టిక్కెట్టుపై గెలిచి స్వార్థ ప్రయోజనాల కోసం నలుగులు ఎమ్మెల్యేలు వైకాపా పంచన చేరిన విజయం అందరికీ తెలుసు. అయితే దుర్మార్గుడు ఒకటి తలిస్తే దేవుడు ఒకటి తలుస్తాడు అన్నట్టు వైకాపాకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు టీడిపి అభ్యర్థికి ఓటు వేశారు. దీంతో అహం తలకెక్కిన జగన్ ఆ నలుగురు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి బహిష్కరించారు. మూడేళ్లగా కంటిలో నలుసు, చెవిలో జోరీగ, చెప్పులో రాయిలా  వేదిస్తున్న లోక్ సభ సభ్యుడు రఘు రామకృష్ణ రాజును బహిస్కరించ డానికి సాహసించని జగన్ పరువు కోసం నలుగురు ఎమ్మెల్యేలపై వేటువేసారు. వారిలో ఆనం రామ నారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి ముగ్గురు రెడ్డి సామాజిక వర్గం వారు. పైగా గ్రేటర్ రాయలసీమలో భాగమైన నెల్లూరు వాస్తవ్యులు కావడం విశేషం. గత ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గం వారు మూకుమ్మడిగా జగన్ వెంట నిలిచారు. రాయల సీమలోని 52 ఎమ్మెల్యే స్థానాలలో వైకాపాకు 49 స్థానాలు వచ్చాయి. నెల్లూరు జిల్లాలో ఉన్న పదిస్థానాలు వైకాపా వైకాపా కైవసం చేసుకున్నది. పట్టభద్రుల, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యాన్ని పరిశీలిస్తే జగన్ కు తిరుగులేని స్థావరమైన రాయలసీమ నుంచే ఆయన కోట బీటలు వారుతున్నదని చెప్పవచ్చు. అలాగే స్వంత సామాజిక వర్గం నాయకులే కోట పెచ్చులు ఊడినట్లు ఆయనకు దూరం అవుతున్నారు. కాగా దళిత సామాజిక వర్గానికి చెందిన ఉండవల్లి శ్రీదేవి వైకాపాకు దూరం కావడం కూడా విశేషాన్ని సంతరించుకున్నది. ఆమె నర్సీపట్నం డాక్టర్ సుధాకర్ లాంటి పలువురు దళితుల ఆత్మ  ఘోషకు ప్రతి రూపంగా నిలిచింది. లాక్ డౌన్ కాలంలో మాస్క అడిగినందుకు, మరణించే వరకు ఆయనను వేధించిన విషయం రాష్ట్రంలో ప్రతి దళిత వ్యక్తికి గుర్తు ఉంది.అలాగే చాలా మంది దళితులు జగన్ పాలనలో అణచి వేతకు బలైన విషయం ఎవరు మరచిపోరు. శ్రీదేవి జగన్‌పై చేసి వీరందరి అక్కసును తిరుగుబాటు రూపంలో తెలియ జేసింది. అలాగే జగన్ ను నమ్మి మోసపోయిన దళితులు, బిసిలు, ఇతర వర్గాల ప్రజలు ఆయనకు దూరం అవుతున్నారు. సకాలంలో జీతాలు అందని ఉద్యోగులు, ఉద్యోగాలు రాని నిరుద్యోగులు, ఆకాశానికి అంటిన ధరలను అందుకోలేని పేద, మధ్యతరగతి ప్రజలు జగన్ ప్రభుత్వం కూలిపోవాలని కోరుకుంటున్నారు. ప్రజలు నమ్మి ఒకసారి అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రం తిరోగమనం పట్టింది. ప్రజలు151 స్థానాలు అప్పగిస్తే కళ్ళు పైకెక్కి జగన్ నియంతలా మారారు. సజ్జల రామకృష్ణా రెడ్డి లాంటి మూర?పు సలహాదారుల మాటవిని విర్రవీగుతున్నారు.రాష్ట్రంలో అభివృద్ధి భూతద్దంతో వెదికినా కనిపించడం లేదు. గుంతల పడ్డ రోడ్లు, చెత్త పన్నులు, అవినీతి పనులతో ప్రజలు విసిగిపోయారు.ఈ నేపథ్యంలో అందరి కళ్ళకు చంద్రబాబు ఒకరే రక్షకునిగా కనిపిస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని విధాలా భయపెట్టినా, కార్యకర్తలను రాజకీయ కదనరంగం వైపు నడిపించిన చంద్రబాబు చంద్రబాబు ఒకరే రాష్ట్రాన్ని బాగు చేయగలరని అన్ని వర్గాల ప్రజలు నమ్ముతున్నారు. అడుగడుగునా జగన్ చేస్తున్న అక్రమాలపై బాబు  చేస్తున్న పోరాటాలను అందరూ ప్రశంసిస్తున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబుకు అనుకూలంగా వచ్చే రాజకీయ సునామీలో జగన్ కోట కూలడం ఖాయం.



డాక్టర్ ఎన్ బి సుధాకర్‌రెడ్డి,
రాష్ట్ర అధికార ప్రతినిధి



దళిత ఉద్యోగి  డాక్టర్. అచ్చెన్న మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెదేపా నేత వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళిత అధికారులపై దాడులు

# డాక్టర్ అచ్చెన్న మృతి కారకులపై చర్యలు తీసుకోవాలి : వర్ల

పెరిగిపోయాయి. డాక్టర్.సుధాకర్ మరణం మరువక ముందే కడప పశు సంవర్ధక శాఖలో వెటర్నరీ డాక్టర్‌గా పనిచేస్తున్న దళిత ఉద్యోగి డా. అచ్చెన్న దీనమైన స్థితిలో మరణించడం బాధాకరం. అన్నమయ్య జిల్లా, రామపురం మండలంలోని 40వ జాతీయ రహదారిపై దళిత డాకర్ట్ అచ్చెన్న భౌతికకాయం కుళ్లిన స్థితిలో పడిఉండటం దయనీయం. డాక్టర్. అచ్చెన్న పనిచేస్తున్న ఆఫీసులోని సహ ఉద్యోగులైన డాక్టర్. సురేంద్రనాథ్ బెనర్జీ, డా. శ్రీధర్ లింగారెడ్డి, డా. సుభాష్ చంద్రబోస్, డా. శారదమ్మ లు హింసించారని పై అధికారులకు పిర్యాదు చేశారు. ఇదే అంశంపై డా. అచ్చెన్న జిల్లా కలెక్టర్ కు సైతం పిర్యాదుచేయడం జరిగింది. తన పై అధికారులు తనను ఏ విధంగా కులం పేరుతో దూషించి మానసికంగా హింసించారో తన కుమారుడితో చెప్పారు. డా. అచ్చెన్న మానసికంగా చాలా బలవంతుడు అయినప్పటికీ మార్చి 12 వ తేది నుంచి కనిపించకుండా పోయాడు. చివరికి మార్చి 24 న కుళ్లిపోయిన శవంగా మారి గుర్తించబడ్డాడు. ఈ నేపద్యం చూస్తుంటే తన పై అధికారులే డా. అచ్చెన్నను హత్య చేసి ఉంటారనే అనుమానాలు కలుగుతున్నాయి. దీనిపై జాతీయ ఎస్సీ కమీషన్ వారు నిష్పక్షపాత విచారణ చేయాల్సిందిగా కోరుతున్నాను. డా.అచ్చెన్నను కులం పేరుతో దూషించి మానసికంగా వేధించి ఆయన మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోండి. తమరు తీసుకునే సత్వర చర్యలు రాష్ట్రంలో ఎస్సీ ఉద్యోగులకు భద్రత, భరోసా కలిగిసాయని అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## ప్రజావాణి



> డ్వాక్రా మహిళలను మోసం చేస్తూ ఆసరా పేరుతో వారోత్సవాలు చేసుకోవడం చాలా దారుణం. రుణ మాఫీ చేయకుండానే బడ్జెట్‌లో ఆసరాకు 6వేల కోట్లు ఖర్చుపెట్టామని అబద్ధపు మాటలు పలకడం ఎంత సబబు. - అచంట సునీత, డ్వాక్రా సాధికార సంఘం అధ్యక్షురాలు

# జగన్ మైండ్ గేమ్ ఆడుతున్నాడు : కొల్లు



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మైండ్ గేమ్ ఆడుతున్నారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. 2019 ఎన్నికలకు ముందు ప్రజల్లో విషం చిమ్మి 151 సీట్లు పొంది లబ్ది పొందారని విమర్శించారు. 151 ఎమ్మెల్యే లు పొందిన జగన్ చక్కటి పాలనా అందించాల్సింది పోయే అవినీతికి తెరలేపారన్నారు. విపరీతంగా అవినీతి సొమ్ము దోచుకొని ఈ డబ్బుతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలని అడ్డగోలు ప్రయత్నం చేసారని అన్నారు. కానీ ప్రజలు మాత్రం చక్కటి తీర్పునిచ్చారని ఆయన అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో డబ్బులకు. ప్రలోభాలకు లొంగకుండా అన్నిటిని ఎదురించి 3 తెలుగుదేశం పార్టీ అబ్యర్ధులను గెలిపించారన్నారు. అంతే కాదు ఎమ్మెల్యేకు చెందిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి పార్టీలో తిరుగుబాటు మొదలైందన్నారు. ఎమ్మెల్యేలు కూడా విజ్ఞతతో అలోచించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించారని స్పష్టం చేశారు. అటు ప్రజల్లోనూ ఇటు ఎమ్మెల్యే లలో కూడా మార్పు వచ్చిందన్నారు. చరిత్రలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులు లేకుండా క్యాష్ ను మాత్రమే అనుమతిస్తూ అంతులేని అవినీతికి తెరలేపారన్నారు. అవినీతి సొమ్మంతా తాడేపల్లికి చేరుతుందని ఆరోపించారు. ఈ డబ్బుతో ఎలాగైనా ఎన్నికల్లో గెలుపొందాలని జగన్ ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇంత అవినీతిలో కూరుకుపోయిన జగన్ మోహన్ రెడ్డి చంద్ర బాబు నాయుడు మీద అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రజల్లో చులకన అయిపోతున్నారని మండిపడ్డారు. స్కిల్ డెవలప్మెంట్,అమరావతి , పోలవరంలో చంద్ర బాబు అవినీతి చేసారని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజలెవరూ జగన్‌ను నమ్మే పరిస్థితిలో లేరు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

## వచ్చే ఎన్నికల్లో వైసిపి ఇంటికే: అనిత



151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు అని విర్రవీగే జగన్ మోహన్ రెడ్డికి పంచుమర్తి అనురాధ గెలుపు చెంప దెబ్బ లాంటిదని టీడీపి నాయకురాలు వంగలపూడి అనిత అన్నారు. ఎమ్మెల్యేల ఎమ్మెల్సీ స్థానంలో అనురాధ గెలుపులో చంద్రబాబు 40 ఏళ్ల ఇండస్ట్రీ అనుభవం. రాజ నీతి, స్ట్రాటజీ ఏంటో జగన్‌కి తెలిసి ఉంటుందన్నారు దటీజ్ చంద్రబాబు..23వ తారీఖున 23 మంది ఎమ్మెల్యేల ఓట్లతో అదీ కూడా నలుగురు వైస్సార్సీపీ ఎమ్మెల్యేల ఓట్లతో గెలవడం గమనించదగిన విషయమన్నారు. పంచుమర్తి అనురాధ ధైర్యం గల మహిళ, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే పోరాట యోధురాలు, ఆమె విజయం ప్రజా విజయమన్నారు. ప్రభుత్వంపై ప్రజలలో ఉన్న తీవ్ర వ్యతిరేకతకు ఈ విజయమే నిదర్శనమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ఇంటికి పోవడం ఖాయమన్నారు.

## రాష్ట్రాన్ని ఆర్థికంగా చంపేశారు: దేవినేని



రాష్ట్రాని ఆర్థికంగా చంపేశారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. అస్తవ్యస్త విధానాలతో సీఎం జగన్ రాష్ట్రాన్ని ఆర్థికంగా చంపేశారని ట్వీట్ చేశారు. అంతులేని అప్పులకు వైసిపి ప్రభుత్వం చిరునామాగా మారిందన్నారు. వైసిపి ప్రభుత్వంలో జరిగిన రాజ్యాంగ ఉల్లంఘనలు, దొడ్డిదారి చెల్లింపులను కాగ్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇప్పటికే దివాలా తీసిన ఏపీ ఆర్థిక వ్యవస్థకు దొంగలెక్కలతో మేకప్ వేస్తున్నారని ఆయన ట్విటర్ ద్వారా అభిప్రాయాన్ని పంచుకున్నారు

## దోపిడి పాలనపై సమర శంఖం పూరిద్దాం: బోడే ప్రసాద్



వైసిపి దోపిడిపాలనపై సమర శంఖం పూరిద్దామని పెనమలూరు మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. పెనమలూరు నియోజకవర్గం, ఉయ్యూరు మండల పరిధిలో ముదునూరు గ్రామంలో "ఇదేంఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై స్పందిస్తూ వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా టిడిపి గెలుస్తుందని అధికారంలోకి రాగాని ప్రతి సమస్యలు తీరుస్తామని బాధితులకు హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. అనంతరం రచ్చబండ కార్యక్రమం నిర్విహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ గత మూడున్నరేళ్ళ జగన్ విధ్వంసకర, దోపిడీ పాలనపై, సామాన్య ప్రజల్లో చైతన్యం రగిలించాలన్నారు. అరాచక, ఆటవిక, అప్రజాస్వామిక పాలనను అంతమొందించేందుకు ప్రజలందరూ కలిసి ముందడుగు వేయాలన్నారు. రాజధానుల పేరిట ప్రాంతీయ చిచ్చు, కులాల మధ్య జాబ్ క్యాలెండర్ అంటూ యువతకు మోసం చేస్తూ పబ్బం గడపుకుంటున్న జగన్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలే మంచి ఉదహారణ అన్నారు. జగన్‌పై ఎంత వ్యతిరేకత ఉందో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే స్పష్టమవుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలిపి చంద్రబాబు సీఎంను చేసి రాష్ట్రాభివృద్ధి సహకరించాలని కోరారు.

## బోండా ఉమా అధ్వర్యంలో మహాధర్నా



మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అధ్వర్యంలో చెత్త పన్ను రద్దు చేయాలని ఆదివారం విజయవాడ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నారు. ప్రజలపై చెత్త పన్ను వేసిన జగన్ చెత్త ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ మహాధర్నా అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయపద్రం చేయాలన్నారు. ప్రజలకు మేలు జరగాలంటే టిడిపితోనే సాధ్యం. చెత్త మీద పన్ను వేసిన జగన్ సర్కార్ ప్రజాగ్రాహానికి గురికాక తప్పదన్నారు.

## వైసీపీ పాలనలో యువత నయవంచనకు గురవుతోంది

వైసిపి పాలనలో యువత వంచనకు గురవుతోందని తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. శనివారం తణుకులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. యువత భవిష్యత్తు బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కృషి చేసిన యువత ప్రస్తుతం నయవంచనకు గురవుతోందని అన్నారు. జాబ్ క్యాలెండర్ పేరిట యువతను మోసం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో యువత టిడిపి అండగా నిలబడి చంద్రబాబును సిఎం చేసి భవిష్యత్ మీద ఆశ కల్పించేలా చేద్దామని హితవు పలికారు.

## యువగళం పాదయాత్ర ఏర్పాట్లను పరిశీంచిన టీడీపీ జిల్లా అధ్యక్షులు



శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం, పెనుకొండ మండలం కియా కార్ల పరిశ్రమ దగ్గర నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం టీడీపీ జిల్లా అధ్యక్షులు బి. కె. పార్థసారథి పరిశీలించారు. అదేవిధంగా గోరంట్ల మండలం గుమ్మయ్యగారిపల్లి నందు యువగళం బహిరంగసభ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి ఇన్చార్జ్‌ను కలిసిన అర్ధవీడు టిడిపి కార్యకర్తలు

ప్రకాశం జిల్లా గిద్దలూరు టిడిపి కార్యాలయంలో శనివారం గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డిని అర్ధవీడు టిడిపి నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి పార్టీ మెరుగైన ఫలితాలు సాధించి టీడిపి అభ్యర్థులు గెలవడంపై వారు ఆనందం హర్షం వ్యక్తం చేస్తూ టిడిపి ఇన్చార్జ్ అశోక్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. 2024 ఎన్నికలలో కూడా టిడిపి ఘనవిజయం సాధిస్తుందని అర్ధవీడు టిడిపి నాయకులు కార్యకర్తలు ధిమా వ్యక్తం చేశారు.

## వాల్మీకులపై ఉన్నట్టుండి జగన్ ప్రేమ

రాష్ట్రంలోని వాల్మీకులపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఉన్నట్టుండి ప్రేమ కలగడం ఏమిటనీ, రాబోయే రోజుల్లో ఓట్ల కోసమే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానించారని టీడీపీ నాయకులు కదిరికోట ఆదెన్న ఆరోపించారు. శనివారం ఎమ్మిగనూరులోని కోట్ల క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఏనాడూ ఆలోచించలేదని దుయ్యబట్టారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



వసుధైక కుటుంబం అనే భారతీయ భావజాలం ప్రపంచానికి పరిష్కార మార్గాలు చూపుతుంది. 2025లోగా దేశంలో క్షయవ్యాధిని నిర్మూలించేందుకు చర్యలు చేపడతాం.

- నరేంద్రమోదీ, ప్రధానిమంత్రి

# అడిగాననే అణిచివేత !

## అనర్హతపై రాహుల్ స్పందన

దేశంలో ప్రజాస్వామ్యంపై దాడులకు సంబంధించి ఉదాహరణలు నిత్యం ఉంటున్నాయని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, బహిష్కృత లోక్‌సభ సభ్యుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయన్ని అనర్హుడిగా శుక్రవారం లోక్‌సభ ప్రకటించిన నేపథ్యంలో మొట్టమొదటిసారి ఆయన శనివారం ప్రతిస్పందించారు. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము వేస్తున్న ప్రధాన ప్రశ్న నుంచి దృష్టి మరల్చేందుకు ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని ఇంతకుముందు తాను ఎన్నోసార్లు చెప్పానని, దీనికి ఉదాహరణలు రోజూ చూస్తున్నామని , ప్రధాని నరేంద్ర మోదీ, ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీ మధ్య సంబంధాలపై తాను పార్లమెంటులో ప్రశ్నించిన ఫలితమే ఇదని ఆయన చెప్పారు. 'పార్లమెంటులో నా ప్రసంగం రద్దు చేయబడింది, తరువాత నేను



లోక్‌సభ స్పీకర్‌కి వివరణాత్మక సమాధానం రాశాను. కొంతమంది మంత్రులు నా గురించి అబద్ధాలు చెప్పారు. నేను విదేశీ శక్తుల నుంచి సహాయం కోరానని ఆరోపించారు. కానీ అలాంటిదేమీ చేయలేదు. ప్రశ్నలు అడగడం ఆపను ప్రధాని మోదీకి, అదానీకి మధ్య ఉన్న సంబంధాలను ప్రశ్నిస్తూనే ఉంటా'నని రాహుల్ స్పష్టంచేశారు. అదీ తన స్వార్థం కోసం కాదని, దేశం కోసం, ప్రజాస్వామ్యం కోసం ప్రశ్నిస్తూనే ఉంటానని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం లోక్‌సభ ఎంపీగా అనర్హత వేటు పడిన తర్వాత రాహుల్ చేసిన పూర్తిస్థాయి ప్రసంగం ఇదే. 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో 'మోదీ ఇంటిపేరు' అంటూ చేసిన వ్యాఖ్యకు సంబంధించి క్రిమినల్ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీని సూరత్ కోర్టు గురువారం దోషిగా నిర్ధారించిన తర్వాత ఇది జరిగింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు బీజేపీ నేతృత్వంలోని కేంద్రంపై తమ దాడిని తీవ్రతరం చేయగా, రాహుల్‌కి చట్టప్రకారం శిక్ష విధించారని పాలకపక్షం వాదిస్తోంది. న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది క్రిమినల్ కేసు కాబట్టి రాహుల్ గాంధీ నేరుగా హైకోర్టు లేదా సుప్రీంకోర్టును ఆశ్రయించలేరు. మొదట గుజరాత్ సెషన్స్ కోర్టు, తరువాత గుజరాత్ హైకోర్టులో అప్పీల్ చేయాల్సి ఉంటుంది. ఈ నిర్ణయాన్ని చట్టపరంగా, రాజకీయంగా సవాలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. ఇదిలా ఉంటే, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా లోక్‌సభలో అదానీ అంశంపై రాహుల్ గాంధీ ప్రశ్నలు అడిగే వీడియోను ట్వీట్ చేశారు 'ఈ ప్రశ్నలు అడిగినందుకే రాహుల్ గాంధీపై దాడి చేస్తున్నారు. ప్రజా సేవకుని గొంతును అణిచివేసేందుకు కుట్రపన్నా'రని ఆమె ట్వీట్ చేశారు.

# కర్ణాటకలో ముస్లిం రిజర్వేషన్లలో కోత

కర్ణాటక ఎన్నికలకు ముందు బీజేపీ ప్రభుత్వం నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసి, వొక్కలిగాలు, లింగాయత్‌ల మధ్య విభజించింది. కర్ణాటక ప్రభుత్వం ఓబీసీ కోటా కింద ముస్లింలకు ప్రస్తుతమున్న 4% రిజర్వేషన్ (2బి కేటగిరీ)ని రద్దు చేసింది. వారిని ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఓబీసీ) కోసం 10% పూల్‌కు బదిలీ చేసింది. లింగాయత్, వొక్కలిగాలకు కోటాను 2% చొప్పున పెంచింది. బసవరాజ్ బొమ్మై నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు కొద్దిసేపటి ముందు ఎస్సీ/ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల నిష్పత్తులను సవరించి వివిధ వర్గాల ద్వారా ఎక్కువ కాలంగా వచ్చిన అధిక కోటాల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుంది. పంచమసాలీ లింగాయత్ అని పిలవబడే లింగాయత్ జనాభాలో గణనీయమైన భాగం రిజర్వేషన్ కేటగిరీని 3బి (5%) నుంచి 2ఏ (15%)కి మార్చాలని ఒత్తిడి చేస్తోంది. ఓబీసీ జాబితాలోని 3ఏ కేటగిరీ రిజర్వేషన్లలో 4% మంజూరు చేసిన వొక్కలిగ సంఘం కూడా ఇదే డిమాండ్ చేసింది. దీని ప్రకారం శుక్రవారం బొమ్మై పరిపాలన ఓబీసీ జాబితాలో మరో రెండు వర్గాలను చేర్చింది 2ఏ వొక్కలిగాస్ 2 డి లింగాయత్‌లకు మొత్తం కోటాను వరుసగా 6%, 7%కి పెంచింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 341(2)ని ఉటంకిస్తూ ఎస్సీ వర్గాన్ని నాలుగు విభాగాలుగా విభజించారని బొమ్మై అన్నారు.

## డెట్ మ్యూచువల్ ఫండ్స్‌పై పన్ను దెబ్బ

డెట్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడిదారులు ఏప్రిల్ 1 నుంచి స్వల్పకాలిక మూలధన లాభాల పన్ను చెల్లించవలసి ఉంటుంది..ఇది ఒక ప్రసిద్ధ పెట్టుబడి ఎంపికగా చేసిన ఇండెక్సేషన్ ప్రయోజనాలను వారికి మంజూరు చేసిన పాలన ముగింపును సూచిస్తుంది. ఫిబ్రవరిలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ద్వారా ప్రవేశపెట్టిన దేశంలోని ప్రత్యక్ష, పరోక్ష పన్నుల విధానంలో 64 సవరణలపై ఎటువంటి చర్చ లేకుండానే శుక్రవారం ఆర్థిక బిల్లు 2023ను లోక్‌సభ ఆమోదించిన తర్వాత డెట్ మ్యూచువల్ ఫండ్స్‌పై పన్ను విధానంలో మార్పు అమల్లోకి వచ్చింది. మార్కెట్ విశ్లేషకుల ప్రకారం విస్తృతంగా ఊహించిన పతనం అనేది బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ప్రజాదరణ పెరగడం, వడ్డీ రూపంలో వచ్చే రాబడిపై కూడా వ్యక్తి స్లాబ్ రేట్ల వద్ద పన్ను విధిస్తారు.

ప్రస్తుతం డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిదారులు విముక్తి సమయంలో మూలధన లాభాలపై పన్ను చెల్లిస్తారు. వర్తించే పన్ను రేటు హోల్డింగ్ వ్యవధిపై ఆధారపడి ఉంటుంది. హోల్డింగ్ కాలం 36 నెలల కంటే తక్కువ ఉంటే, లాభాలను స్వల్పకాలిక మూలధన లాభాలుగా పరిగణించి, స్లాబ్ రేట్ల వద్ద పన్ను విధిస్తారు. హోల్డింగ్ వ్యవధి 36 నెలల కంటే ఎక్కువ ఉంటే, లాభాలను దీర్ఘకాలిక మూలధన లాభాలుగా పరిగణించి ఇండెక్సేషన్ ప్రయోజనంతో పన్ను రేటు 20 శాతంగా ఉంటుంది.

## భావి బౌద్ధ ఆధ్యాత్మిక నాయకుడు మంగోలియన్ బాలుడు

యుఎస్‌లో జన్మించిన ఎనిమిదేళ్ల మంగోలియన్ బాలుడు అగుయిడాయ్, అచిల్తాయ్ అల్తన్నార్ అనే కవల పిల్లల్లో ఒకరైన బాలుడిని భావి ఆధ్యాత్మిక గురువుగా బౌద్ధ గురువు దలైలామా ప్రకటించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో జరిగిన ఒక వేడుకలో దలైలామాతో ఎనిమిదేళ్ల బాలుడిని చూపిస్తూ ఈ ప్రకటన చేశారు. యుఎస్‌లో జన్మించిన మంగోలియన్ బాలుడిని టిబెటన్ బౌద్ధమతంలో మూడవ అత్యంత ముఖ్యమైన ఆధ్యాత్మిక నాయకుని పునర్జన్మగా దలైలామా ప్రకటించారు. ప్రస్తుతం దలైలామా ప్రవాసంలో ఉన్నారు.

## కర్ణాటకలో 124 మందితో కాంగ్రెస్ తొలిజాబితా

మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేంద్ర మాజీ మంత్రి హెచ్.కె. మునియప్ప, కెపిసిసి అధ్యక్షుడు డి.కె. పేర్లు కర్ణాటక శాసనసభ ఎన్నికల కోసం కాంగ్రెస్ శనివారం విడుదల చేసిన 124 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాలో చోటు చేసుకున్నాయి. కర్ణాటకలో ఏప్రిల్-మే 2023లో ఎన్నికలు జరగనున్నాయి. భారత ఎన్నికల సంఘం ఇంకా ఎన్నికల తేదీలను ప్రకటించలేదు.

## సీబీఐ ఎదుట హాజరైన తేజస్వి

ఉద్యోగాల కోసం భూ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న బిహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ శని వారం ఇక్కడ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) ఎదుట విచార ణకు హాజరయ్యారు. గతంలో మూడు సార్లు హాజరు వాయిదా పడిందని అధికారులు తెలిపారు. ఉదయం 10:30 గంటలకు సీబీఐ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న తరువాత, రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) నాయ కుడు అవసరమైన లాంఛనాలు పూర్తి చేసిన తర్వాత దర్యాప్తు బృందం వద్దకు తీసుకెళ్లారు. ఈ నెలలో యాదవ్‌ను అరెస్టు చేయబోమని సీబీఐ గత వారం ఢిల్లీ హైకోర్టుకు హామీ ఇచ్చింది. ఆర్జేడీ నాయకుడి తరపు న్యాయవాది మణీం దర్ సింగ్ ప్రకారం, ప్రస్తుతం కొనసా గుతున్న బిహార్ అసెంబ్లీ సమావేశాలు ఏప్రిల్ 5న ముగియను న్నందున, అందువల్ల హాజరు కావడానికి తనకు కొంత సమయం కావాలని యాదవ్ ఫెడరల్ ఏజెన్సీకి తెలియజేశారు. మార్చి 25న ఉదయం 10:30 గంట లకు ఢిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాల యంలోని దర్యాప్తు అధికారి ఎదుట యాదవ్ హాజరుకావాలని కూడా సింగ్ కోర్టుకు తెలిపారు. సీబీఐ తరపు న్యా యవాది డిపి సింగ్ కోర్టుకు అసెంబ్లీని శనివారాల్లో నిర్వహించడం లేదని, యాదవ్ తన సౌలభ్యం ప్రకా రం మార్చిలో ఏదైనా శనివారం ఏజెన్సీ ముందు హాజరుకావచ్చని కోర్టుకు చెప్పారు. తనకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 28, మార్చి 4, 11 తేదీల్లో జారీచేసిన సమన్లను రద్దు చేయాలని ఆర్జేడీ నేత కోరారు. మార్చి 15న ఉద్యోగాల కుంబ కోణం కేసులో యాదవ్ తండ్రి లాలూ ప్రసాద్, తల్లి రబ్రీ దేవి ఇద్దరు బిహార్ మాజీ ముఖ్యమంత్రులు, సోదరి మిసా భారతి, ఇతరులకు ప్రత్యేక సీబీఐ కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

## దోషులైన ప్రజాప్రతినిధుల అనర్హతపై పిటిషన్

కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎంపీగా అనర్హత వేటు పడిన నేపథ్యంలో, క్రిమినల్ కేసులో దోషిగా తేలిన తర్వాత శాసనసభ్యులను పార్లమెంటు లేదా రాష్ట్ర అసెంబ్లీకి స్వయంచాలకంగా అనర్హులుగా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ శనివారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 8(3) చట్ట విరుద్ధ మని పేర్కొంటూ ఒక శాసన సభ్యుడిని స్వయంచాలకంగా అన ర్హులుగా ప్రకటించడాన్ని ఈ పిటిషన్ రాజ్యాంగ బద్ధంగా సవాలు చేస్తోంది.

ప్రపంచం

చైతన్యరథం

https://www.telugudesam.org/



టెక్ దిగ్గజం ఇంటెల్ సహవ్యవస్థాపకుడు గోర్డాన్‌మూర్ కన్నుమూశారు. ప్రాసెసర్ల ఉత్పత్తితో టెక్ ప్రపంచంలో విప్లవానికి నాంది పలికారు. ఇప్పటికి అధిక శాతం కంప్యూటర్లలో ఇదే సంస్థకు చెందిన ప్రాసెసర్లను వాడుతున్నారు.

# 'ఖలిస్థాన్'కు చోటివ్వొద్దు

**బ్రిటిష్ ఎంపీ బ్లాక్‌మన్ సూచన**

లండన్ - లండన్‌లోని భారత హైకమిషన్‌పై దాడి జరిగిన తర్వాత బ్రిటన్‌లో ఇలాంటి ఘటనలు జరగడం అవమానకరమని హారో ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ అన్నారు. లండన్‌లోని భారత హైకమిషన్ భవనంపై ఖలిస్థానీ పోకిరీలు దాడిచేసిన విషయాన్ని ఎంపీ బాబ్ బ్లాక్‌మన్ శుక్రవారం హౌస్ ఆఫ్ కామన్స్‌లో లేవనెత్తారు. హైకమిషన్‌పై దాడి జరగడం ఇది ఆరోసారి అని బ్లాక్‌మన్ అన్నారు. భారత హైకమిషన్ వెలుపల ఆదివారం ఖలిస్థానీయులు చేసిన పోకిరి పని దేశానికి పూర్తి అవమానకరమని, బ్లాక్‌మన్ చెప్పారు. ఈ ఘటన తన నియోజకవర్గంలో చోటుచేసుకుందని, సెక్యూరిటీ గార్డులు గాయపడడం, భారత జాతీయ పతాకం త్రివర్ణ పతాకం తొలగించడం వంటి విధ్వంసక చర్యల పట్ల ఆయన తీవ్ర ఆక్షేపణ తెలిపారు. కెనడా, అమెరికా, ఆస్ట్రేలియాలో కూడా ఇలాంటి



దాడులు జరిగాయని చెప్పారు. పస్తుతం దేశంలో ఖలిస్థానీ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నామని, ఈ టెర్రరిస్టులను నిషేధించే అంశంపై చర్చించాలని ఆయన సూచించారు. పెన్నీ మోర్డాంట్ తన ప్రతిస్పందనలో దాడిని ఖండించినందుకు బాబ్ బ్లాక్‌మన్‌కు ధన్యవాదాలు తెలిపారు. భారత హైకమిషన్ భద్రతను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని హామీ ఇచ్చారు. 'నిషేధించే చర్యలు సహా వారెంట్లు, క్రిమినల్ ప్రొసీడింగ్స్‌తో కూడిన చర్య అవసరమా అనేది పోలీసులు, క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ నిర్ణయించాల్సి ఉంటుందని, దాని గురించి మరింత వ్యాఖ్యానించలేనని, ఈ సమస్యపై భారత ప్రభుత్వంతో కూడా సంప్రదిస్తున్నామని మోర్డాంట్ చెప్పారు. కెనడా, బ్రిటన్, అమెరికాల్లో ఖలిస్థానీ వేర్పాటువాద భావజాలానికి కట్టుబడి ఉందని విదేశాల్లో వసిస్తున్న భారతీయ ప్రవాసులు, సిక్కులపై ఖలిస్థానీ ఉగ్రవాదుల దాడులు పెరిగాయని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రారంభం నుంచి ఆస్ట్రేలియాలో మూడు పర్యాయాలు దేవాలయాలు ధ్వంసం చేశారని, కెనడాలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేశారని, శాన్ ఫ్రాన్సిస్కో లండన్‌లోని భారత హైకమిషన్ కాన్సులేట్‌లు, కార్యాలయాలు వరుసగా దాడులు చేశారు.

## ఎన్‌ఆర్‌ఐ టిడిపి మేరీలాండ్ (యూఎస్ఎ) ఎగ్జిక్యూటివ్ కమిటి నియామకం

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎన్‌ఆర్‌ఐ టిడిపి మేరీలాండ్ (యూఎస్ఎ) ఎగ్జిక్యూటివ్ కమిటీని నియమించినట్లు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా రాజా రావులపల్లి, ఉపాధ్యక్షుడిగా నాగప్రసాద్ గనపనేని, ప్రధాన కార్యదర్శిగా శోంబాబు ముళ్లపూడి, కోశాధికారిగా నాగసుష్మ, యలమంచిలి, రీజియనల్ కౌన్సిల్ రిప్రజెంటేటివ్‌గా గోపికృష్ణ అమిరినేని, సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా జానకీరామ భోగినేనిలను నియమించినట్లు ఆయన తెలిపారు.

## ఎన్‌ఆర్‌ఐ టిడిపి శాక్రమెంటో (యూఎస్ఎ) ఎగ్జిక్యూటివ్ కమిటి నియామకం

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎన్‌ఆర్‌ఐ టిడిపి శాక్రిమెంటో (యూఎస్ఎ) ఎగ్జిక్యూటివ్ కమిటీని నియమించినట్లు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా అమితాబ్ షేక్, ఉపాధ్యక్షుడిగా వెంకట్ కోనేరు, ప్రధాన కార్యదర్శిగా మురళీచంద్ర, కోశాధికారిగా హరి దిరిశాల, రీజియనల్ కౌన్సిల్ రిప్రజెంటేటివ్‌గా రామకృష్ణ మాదాల, సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా రామారావు కోమటినేని లను నియమించినట్లు ఆయన తెలిపారు.

## ఇమ్రాన్‌కు ముందస్తు బెయిల్ పొడిగింపు



లాహోర్- ఉగ్రవాదానికి సంబంధించిన ఐదు కేసుల్లో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు మంజూరైన రక్షిత బెయిల్‌ను పాక్ ఉన్నత న్యాయస్థానం మార్చి 27 వరకు పొడిగించింది. ఈ కేసును ఇద్దరు సభ్యుల బెంచ్ విచారించింది. 70 ఏళ్ల పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) చీఫ్ కట్టుదిట్టమైన భద్రత మధ్య విచారణకు హాజరైన తర్వాత లాహోర్ హైకోర్టు (ఎల్‌హెచ్‌సి) ఖాన్‌కు ముందస్తు బెయిల్ పొడిగింపును మంజూరు చేసింది. గత వారం ఈ ఐదు కేసుల్లో ఖాన్‌కు మార్చి 24 వరకు ముందస్తు బెయిల్ మంజూరైంది.

## భారత్‌కు మద్దతుగా భారతీయ అమెరికన్ల ర్యాలీ

వాషింగ్టన్ - ఈ వారారంభంలో వేర్పాటువాద సిక్కులు ధ్వంసం చేసిన శాన్ ఫ్రాన్సిస్కోలోని కాన్సులేట్ ముందు భారతదేశానికి మద్దతుగా పెద్ద సంఖ్యలో భారతీయ-అమెరికన్ కమ్యూనిటీ సభ్యులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఖలిస్థాన్ అనుకూల నిరసనకారుల బృందం గత ఆదివారం శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్‌పై దాడి చేసి ధ్వంసం చేసింది. ఖలిస్థాన్ అనుకూల నినాదాలు చేస్తూ నిరసనకారులు నగర పోలీసులేర్పాటు చేసిన తాత్కాక భద్రతా అడ్డంకులను ధ్వంసం చేశారు. కాన్సులేట్ ప్రాంగణంలో రెండు ఖలిస్థానీ జెండాలు ఏర్పాటు చేశారు. వెంటనే ఇద్దరు కాన్సులేట్ సిబ్బంది ఈ జెండాలను తొలగించారు. శుక్రవారం భారత్‌కు సంఘీభావం తెలిపేందుకు అనేక మంది భారతీయ అమెరికన్లు శాన్‌ఫ్రాన్సిస్కో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

## దక్షిణ కొరియాపై 'నియంత్రణ' ఎత్తివేత: జపాన్



టోక్యో - దక్షిణ కొరియాపై 2019లో విధించిన మూడు కీలక సెమీ కండక్టర్ సంబంధిత పదార్థాల ఎగుమతి నియంత్రణలను గురువారం నుంచి ఎత్తివేస్తున్నట్లు జపాన్ ఆర్థిక, వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే ఈ సమస్యపై ప్రపంచ వాణిజ్య సంస్థతో ఫిర్యాదును ఉపసంహరించుకుంటామని సియోల్ తెలిపింది. జపాన్, దక్షిణ కొరియాల మధ్య సంబంధాలను మెరుగుపరిచే చర్యల్లో భాగంగా ఇటీవలి ప్రయత్నంలో ఈ ప్రణాళికకు అంగీకరించాయి. పెరుగుతున్న ప్రాంతీయ బెదిరింపులకు అధిగమించి సంబంధాలను చక్కదిద్దుకోవాలని రెండు దేశాల నాయకులు అంగీకరించారు. అరుదైన సమావేశంలో ఉత్తర కొరియా క్షిపణి బెదిరింపులకు ప్రతిస్పందనగా దక్షిణ కొరియా ఏకీకరణ మంత్రి, సీనియర్ జపాన్ ప్రభుత్వ అధికారులు తమ సన్నిహిత సహకారాన్ని పునరుద్ఘాటించిన కొన్ని గంటల తర్వాత ఈ ప్రకటన వచ్చింది. దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ గత వారం జపాన్ ప్రధాన మంత్రి ఫుమియో కిషిడాతో జరిపిన శిఖరాగ్ర సమావేశంలో సాధారణ సందర్శనలను పునఃప్రారంభించాలని, భద్రత, వాణిజ్యం, ఇతర సమస్యలపై ఉన్నత స్థాయి చర్చలను ప్రారంభించడానికి అంగీకారం కుదిరింది. ప్రాంతీయ భద్రతకు తీవ్రమైన, ఒత్తిడితో కూడిన ముప్పు, అంతర్జాతీయ సమాజానికి స్పష్టమైన సవాలుకు ప్రతీకగా ఉత్తర కొరియా నిర్వహిస్తున్న క్షిపణి పరీక్షలు నిలుస్తాయని రెండుదేశాలు అభిప్రాయపడ్డాయి.

## అణ్వాయుధ ప్రయోగంపై మాస్కో అన్యాపదేశ హెచ్చరిక



మాస్కో - ఉక్రెయిన్ ఎదురుదాడికి దిగితే తాము అచేతనంగా ఉండమని రష్యా హెచ్చరించింది. ఎదురుదాడికి తగిన ప్రతివ్యూహం ఉంటుందని, వాటిని ఎదుర్కొనేందుకు ఎటువంటి ఆయుధాలనైనా వినియోగిస్తామని రష్యా మాజీ అధ్యక్షుడు డిమిత్రి మెద్వెదెవ్ అణ్వాయుధాల ప్రయోగం గురించి అన్యాపదేశంగా హెచ్చరించారు. ఉక్రెయిన్ ఎదురుదాడి ప్రణాళికల గురించి రష్యన్ జనరల్‌లకు తెలుసునని, క్రిమియాను ఉక్రెయిన్ తిరిగి స్వాధీనం చేసుకోవాలని యోచిస్తే తాము ఏదైనా ఆయుధాన్ని ఉపయోగించవచ్చునని రష్యా మాజీ అధ్యక్షుడు డిమిత్రి మెద్వెదేవ్ హెచ్చరించారు. బఖ్ముట్‌లో యుద్ధం మాత్రం కొనసాగుతుందని ఆయన స్పష్టంచేశారు. ఉక్రెయిన్ బలగాలు ఎదురుదాడికి సిద్ధమవుతున్నాయని మెద్వెదేవ్ పేర్కొన్నారు. రష్యా జనరల్ స్టాఫ్ పరిణామాల గురించి తెలుసుకుని ప్రతిస్పందనను లెక్కిస్తున్నారని ఆయన అన్నారు. 'వారు ఎదురుదాడికి సిద్ధమవుతున్నారు. అది అందరికీ తెలుసు. మా సాధారణ సిబ్బంది దీనిని గమనిస్తున్నారు. అందుకు ప్రతిచర్యల గురించి సిద్ధం చేస్తున్నారని మెద్వెదేవ్ చెప్పినట్లు గార్డియన్. రష్యన్ ప్రసారకర్తలు పేర్కొన్నారు. మెద్వెదేవ్ రష్యన్ భద్రతా మండలి డిప్యూటీ ఛైర్‌గా ఉన్నారు. ఉక్రెయిన్ 2014లో రష్యన్లు స్వాధీనం చేసుకున్న క్రిమియన్ ద్వీపకల్పాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తే మాస్కో ఖచ్చితంగా'ఏదైనా ఆయుధాన్ని" ఉపయోగిస్తుందని చెప్పారు.

# పర్యాటకం.. సంస్కృతి

చైతన్యరథం
https://www.telugudesam.org/



వీకెండ్స్‌లో ట్రావెల్ ప్లాన్ పెట్టుకోకూడదు. వీకెండ్స్‌లో ఎక్కువ మంది టూర్లకు వెళుతుంటారు. కాబట్టి ఆ సమయంలో విమాన ఛార్జీలు, హెూటల్ రూమ్ ఛార్జీలు ఎక్కువగా ఉంటాయి. మంగళవారం నుంచి గురువారం మధ్యలో అయితే మంచిది.

"యేర్కాడ్" ఎటు చూసినా గార్డెన్స్.. కాఫీ తోటలు.. పార్కులు.. పచ్చదనం.తో నిండి ఉంటుంది. ఫ్యామిలితో గాని.. ఒంటరిగా కానీ టూర్‌ని ఎంజాయ్ చేయడానికి ఎంతో అనువైన చక్కటి ప్రదేశం ఇది. వేసవిలో టూర్‌ని ఎంజాయ్ చేయాలనుకునే వారికీ బెస్ట్ ప్లేస్ కూడా.. అక్కడి ఆహ్లాదకరమైన వాతావరణం ప్రకృతి ప్రేమికులను, యాత్రికులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

# పేదల ఊటీ.. యేర్కాడ్





## సమ్మర్‌లో సూపర్ టూర్



తమిళనాడు రాష్ట్రంలో సేలం పట్టణానికి దగ్గర్లోగల "యేర్కాడ్" దేశంలోని హిల్‌స్టేషన్లలో ఒకటిగా పేరుగాంచింది. చెన్నై నగరానికి 370 కిలోమీటర్ల దూరంలో ఉన్న యేర్కాడ్‌ను "పేదల ఊటీ" అని ముద్దుగా పిలుస్తుంటారు. సెర్వరాయన్ పర్వత శ్రేణుల్లో సముద్ర మట్టానికి 1,500 మీటర్ల (4,920 అడుగులు) ఎత్తులో ఉండే యేర్కాడ్‌లో.. వేసవికాలంలో గరిష్ట ఉష్ణోగ్రత 30 డిగ్రీల సెల్సియస్‌గా, కనిష్ట ఉష్ణోగ్రత 16 డిగ్రీల సెల్సియస్‌గా ఉంటుంది. అందుకే ఎప్పుడూ చల్లగా ఉండే, ఈ హిల్‌స్టేషన్‌ను ఏడాది పొడవునా పర్యాటకులు సందర్శిస్తుంటారు.

### యేర్కాడ్ పేరు ఎలా వచ్చిందంటే..

తమిళ భాషలో "ఏరి" అంటే "సరస్సు" అనే అర్థం కాగా, "కాడు" అంటే "అడవి" అని అర్థం. ఏరి కాడు అనే పదాలే క్రమంగా "యేర్కాడ్"గా రూపాంతరం చెందినట్లు స్థానికులు చెబుతుంటారు. యేర్కాడ్ కాఫీ తోటలకు కమలా పండ్లకు ప్రసిద్ధి. యేర్కాడ్‌లో బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా సారథ్యంలో నిర్వహించబడే "ఆర్కిడారియం" పర్యాటకులకు కనువిందు చేస్తుంటుంది.

### ఇలా చేరుకోవచ్చు

విమాన ప్రయాణంలో తిరుచ్చిరాపల్లి వరకు ప్రయాణించి, ఆపై కోయంబత్తూర్ నుంచి బస్సు మార్గంలో యేర్కాడ్ చేరుకోవచ్చు. రైలు ప్రయాణంలో అయితే చెన్నై-కోయంబత్తూర్ రైలు మార్గంలో చెన్నై నుంచి 335 కిలోమీటర్ల దూరంలోని సేలం జంక్షన్ వద్దకు చేరుకోవచ్చు. అక్కడినుంచి 35 కిలోమీటర్ల దూరంలోగల యేర్కాడ్‌కు బస్సు మార్గంలో వెళ్లవచ్చు. తమిళనాడు రాష్ట్రంలోని ప్రధాన పట్టణాల నుంచి సేలం వరకు కూడా బస్సు సర్వీసులు అందుబాటులో ఉన్నాయి.

### అందుబాటు ధరల్లో వసతులు

యేర్కాడ్‌లో అనేక స్టార్ హెూటళ్లతోపాటు చిన్నా, పెద్దా హెూటళ్లు కూడా చాలానే ఉన్నాయి. అలాగే హాలిడే హెూమ్స్, రిసార్టులు, గెస్ట్‌హౌస్‌లకు కూడా కొదువేలేదు. వీటితోపాటు తమిళనాడు రాష్ట్ర పర్యాటక సాఖ ఆధ్వర్యంలో నిర్వహించే తమిళనాడు, యూత్ హాస్టల్‌లు అందరికీ అందుబాటు ధరల్లో లభ్యమవుతాయి.

### మే రెండో వారంలో సమ్మర్ ఫెస్టివల్

యేర్కాడ్‌లో ప్రతి సంవత్సరం సమ్మర్ ఫెస్టివల్‌ను వైభవంగా నిర్వహిస్తుంటారు. ఇది మే రెండో వారంలో ప్రారంభమవుతుంది. యేర్కాడ్‌లో భూముల సేద్యం ఉండదు. ఇక్కడంతా ఎక్కువగా కాఫీ తోటలనే సాగు చేస్తుంటారు. అదే విధంగా పనసపండ్లు, బెర్రీలు, కమలాపండ్లు, జామపండ్లను విరివిగా పండిస్తారు.



### పర్యాటకులను ఆకర్షించే "సరస్సు"

యేర్కాడ్‌లో అడుగుపెట్టగానే ఆకర్షించే మరో ప్రదేశం అందమైన "సరస్సు". అందులో పడవ షికార్లు. ఆ తరువాత చిన్న సైజు జంతు ప్రదర్శన శాల (జూ), అన్నా పార్కు చూడదగ్గవి. అన్నా పార్కులో పలు ఆకృతుల్లో కత్తిరించిన మొక్కలు, వివిధ రంగుల్లో విరబూసిన పువ్వులు, సేదదీర్చే కాంక్రీటు గుడారాలు, దేవతా మూర్తుల ప్రతిమలు ఆకట్టుకుంటాయి.

### తప్పక చూడాల్సిన "సెర్వరాయణ్ దేవాలయం"

యేర్కాడ్‌లోని అతి ఎత్తైన ప్రదేశం "సెర్వరాయణ్ దేవాలయం" చూడదగ్గ ప్రదేశం. ఇది సముద్ర మట్టానికి 5326 అడుగుల ఎత్తులో ఉంటుంది. యేర్కాడ్ కొండల ప్రాంతం "షెవరాయ్ హిల్స్"గా పిలువబడుతోంది. ఇక్కడ అడవిదున్నలు, జింకలు, ఎలుకలు, కుందేళ్లు, నక్కలు, మాంగూస్, ఉడుతలు, పావురాళ్లు, పాములు, బుల్‌బుల్ పిట్టలు, పక్షులు.. తదితర అడవి జంతువులు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటాయి.

### టూరిస్ట్ అట్రాక్షన్ "రీసెర్చ్ స్టేషన్"

అలాగే హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ చూడదగ్గ మరో ప్రదేశం. యేర్కాడ్ సరస్సుకు పది కిలోమీటర్ల దూరంలో ఉండే "లేడీస్ సీట్" చూడదగ్గ ప్రదేశం. లేడీస్ సీట్ వెళ్లేందుకు సేలం నుంచి యేర్కాడ్‌కు వెళ్లే రహదారిలో మెలికలు తిరిగే రోడ్లలో ప్రయాణం ఉల్లాసభరితంగా సాగుతుంది. ఆ తరువాత పగోడా పాయింట్, సెర్వరాయణ్ టెంపుల్, నార్టన్ బంగళా, బియర్స్ కేవ్ (ఎలుగుబంట్ల గుహ), 1857 సిపాయిల తిరుగుబాటు సందర్భంగా కీలకపాత్ర పోషించిన "ది గ్రేంజ్" కోట, 1917లో స్థాపించిన మౌంట్‌ఫర్డ్ ఉన్నత పాఠశాల చూడదగ్గ ఇతర ముఖ్యమైన ప్రదేశాలు.









చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం

'రంగమార్తాండ' చూశాను. ఈ మధ్యకాలంలో వచ్చిన ఒక మంచి చిత్రం ఇది. ప్రతి ఆర్టిస్ట్‌కు తన జీవితాన్నే కళ్ల ముందు చూస్తున్న భావన కలుగుతుంది. సెకండాఫ్ మొత్తం అప్రయత్నంగానే కన్నీరు వచ్చేసింది. - చిరంజీవి





28

రావణాసుర మేకర్స్ తాజాగా ఈ సినిమా ట్రైలర్ డేట్‌ను ప్రకటించారు. ట్రైలర్‌ను మార్చి 28న రిలీజ్ చేస్తున్నట్లు పోస్టర్‌ను రిలీజ్ చేశారు.



## అవకాశాలు రావనే భయం నాలో లేదు..

జాతిరత్నాలు చిత్రంతో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న నాయిక ఫరియా అబ్దుల్లా. తాజా ఇంటర్వ్యూలో రవితేజ సరసన ఆమె నటించిన 'రావణాసుర' చిత్ర విశేషాలు తెలిపింది. 'ఈ చిత్రంలో కనకమహాలక్ష్మి అనే లాయర్ పాత్రలో కనిపిస్తాను. 'జాతిరత్నాలు' చిత్రంలోని లాయర్ తరహా పాత్ర కాదు. తనొక ఇల్లాలు. ఇందులో సీరియస్‌గా ఉంటుంది. హావభావాల్లో పరిణితి ప్రదర్శించా. నటించేందుకు ఆస్కారమున్న క్యారెక్టర్ ఇది. రవితేజ నాకు సీనియర్ లాయర్ పాత్రలో నటించారు. కథతో పాటు నా పాత్ర మారుతుంటుంది. నా కెరీర్ ఎలా ఉండాలి అనే అవగాహన ఉంది. అవకాశాలు రావేమో అనే భయం నాలో లేదు. దర్శకత్వం, నిర్మాణం చేయాలనే ఆలోచనలు ఉన్నాయి. యాక్షన్, పీరియాడిక్ మూవీస్ చేయాలని ఉంది. ప్రస్తుతం తెలుగు, తమిళం, హిందీలో ఒక్కో సినిమాలో నటిస్తున్నాను' అని చెప్పింది. ఈ చిత్రం ఏప్రిల్ 7న విడుదలకానుంది.




## దసరా సినిమాకు సెన్సార్ ఎన్ని కట్స్ చెప్పిందంటే...

నాని అభిమానులు, సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దసరా' త్వరలోనే విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకుంది. యూఏ సర్టిఫికెట్ జారీ చేసిన సెన్సార్ బోర్డు సబ్‌టైటిల్స్‌సహా అసభ్యకరమైన సంభాషణలకు 'మ్యూట్' పెట్టాలని, డిస్‌క్లైమర్ (ధూమపానం, మద్యపానం ఆరోగ్యానికి హానికరం) ఫాంట్ పెంచమని, వైలెన్స్ అధికంగా ఉన్న సన్నివేశాలను సీజీతో కవర్ చేయాలని చిత్ర బృందానికి సూచించింది. మొత్తంగా 16 కట్స్ చెప్పింది. ఈ సినిమా నిడివి 2 గంటల 39 నిమిషాలు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మార్చి 31 నుంచి మొదలు కాబోతుంది.



## అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా రొనాల్డో రికార్డు

పోర్చుగల్ సాకర్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో ఖాతాలో మరో రికార్డు చేరింది. యూరోపియన్ క్వాలిఫయర్‌లో భాగంగా శుక్రవారం లిచ్టెన్‌స్టెన్‌తో పోరులో పోర్చుగల్ తరపున రొనాల్డో 197వ మ్యాచ్ ఆడాడు. దీంతో కువైట్‌కు చెందిన బాదెర్ అల్ ముతావ(196 మ్యాచ్‌లు) రికార్డును అధిగమించాడు. దీనికి తోడు యూరప్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన సెర్గియో రామోస్(180) ఫీట్‌ను రొనాల్డో 2021లో అందుకున్నాడు. ఇదిలా ఉంటే పోర్చుగల్ తరపున అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో అత్యధిక గోల్స్(118)తో రొనాల్డో కొనసాగుతున్నాడు.

### ఉమెన్ ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

ఢిల్లీ x ముంబై
(సా.7.30 నుంచి) (ఫైనల్ మ్యాచ్)

# నేడు డబ్ల్యూపీఎల్ ఫైనల్.. హిస్టరీ రిపీట్ అవుతుందా?



2008లో ప్రారంభమైన ఐపీఎల్ తొలి మ్యాచ్ నుంచే అభిమానులకు ఉర్రూతలూగించింది. ఏళ్లు గడిచేకొద్దీ ఐపీఎల్ రేంజ్ పెరుగుతూనే వస్తోంది. ఇప్పుడు మిగతా లీగ్‌లకు అందనంత ఎత్తులో ఐపీఎల్ నిలిచింది. మహిళలకు కూడా ఒక లీగ్ నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించింది. వేలం పాటలో కీలకమైన ఆటగాళ్లు భారీ ధర పలికారు. అచ్చం ఐపీఎల్‌లాగే తొలి మ్యాచ్ నుంచి అభిమానుల ఆసక్తి పెంచుతూ వచ్చిన డబ్ల్యూపీఎల్.. చివరి దశలో కూడా ఐపీఎల్ అడుగు జాడల్లోనే నడుస్తోంది. డబ్ల్యూపీఎల్ ఎలిమినేటర్‌లో యూపీ వారియర్‌ను ఓడించిన ముంబై ఇండియన్స్ ఫైనల్ చేరిన సంగతి తెలిసిందే. అప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు డబ్ల్యూపీఎల్ ఫైనల్ చేరుకుంది. తన ప్రత్యర్థి కోసం వెయిట్ చేస్తూ ఉంది. ఢిల్లీ సారథి మెగ్ లానింగ్ ఈ లీగ్ అంతా అద్భుతంగా రాణించి తమ జట్టును ఫైనల్ చేర్చింది. ఇక్కడే ఒక ఆసక్తికర విషయం గమనించాల్సి ఉంది. 2008లో తొలి ఐపీఎల్ ఫైనల్ చేరిన రాజస్థాన్ రాయల్స్ చెన్నై సూపర్ కింగ్స్. చెన్నైకి ధోనీ సారథ్యం వహించగా.. రాజస్థాన్‌కు షేన్ వార్న్ కెప్టెన్. ఇప్పుడు డబ్ల్యూపీఎల్‌లో కూడా ముంబైకి భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా ఉండగా.. ఢిల్లీకి ఆసీస్ సారథి మెగ్ లానింగ్ సారథ్యం వహిస్తోంది. మరి అప్పట్లో షేన్ వార్న్ గెలిచినట్లే.. లానింగ్ కూడా హిస్టరీ క్రియేట్ చేస్తుందా? లేక హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర తిరగరాస్తుందా? అనేది నేటి మ్యాచ్‌తో తేలనుంది.

చైతన్యరథం



## టిడిపి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి:

**టీడీపీ నాయకులు అజ్మీర రాజునాయక్, ముద్రగడ వంశీ**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు అజ్మీర రాజు నాయక్, ముద్రగడ వంశీలు పిలుపునిచ్చారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సభను హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుంది ఈ సభను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలి అని కోరారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబు నాయుడు, తెలంగాణా రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ లు వస్తున్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత ప్రజలకు రాజకీయ చైతన్యం వచ్చింది అని ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన తర్వాతనే సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయని అలాగే ప్రతి సామాన్యుడికి కావాల్సిన అనేక సంక్షేమ పథకాలను రూపొందించి తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు.



## టిడిపి కార్యకర్త మృతి

వనపర్తి జిల్లా కేంద్రంలో 1వ, వార్డు రాయిగడ్డ వీధిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త తైలం శ్రీనివాసులు శనివారం గుండెపోటుతో మరణించారు, టిడిపి నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి మృతుడి భార్య తైలం సరళ, కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి వారికి మనోధైర్యం ఇచ్చారు, మృతుడికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు, మృతుడి భార్యకు 10.000/- పదివేల రూపాయలు ఆర్థిక సహాయం నాగర్ కర్నూల్ పార్ల మెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి.రాములు ద్వారా వారికి అంద జేశారు. జి.రాములు తైలం శీను పార్థివ దేహంపై పూల మాల వేసి నివాళులు అర్పించారు, తెలుగు దేశం పార్టీ నాయకులు ఏర్పుల రవి యాదవ్, జనజ్వలడి రాధా కృష్ణ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు టిడిపి గౌస్, నందిమల్ల రమేష్ , కాగితాల లచ్చ న్న ,బండారు గోపాల్, ఎం బాలు నాయుడు, ఆవుల శ్రీనివాసులు యాదవ్,కొత్త గోల్ల శంకర్,యం.డి.ఖాథర్ నివాళు లర్పించిన వారిలో ఉన్నారు.

# టిడిపి ఆవిర్భావ దినోత్సవ సభ కోసం 12 కమిటీల ఏర్పాటు

**- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో భారీ ఏర్పాట్లు**

**- రెండు తెలుగు రాష్ట్రాలు, అండమాన్ నికోబర్ నుండి 15 వేల మంది పార్టీ ప్రతినిధుల హాజరు**



ఎన్టీఆర్ భవన్ లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మార్చి 29వ తేదీన జరగనున్న తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ ప్రతినిధుల సభను విజయంతంగా నిర్వహించేందుకు 12 కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ జాబితాలో ఆహ్వాన కమిటీ, సభాప్రాంగణ అలంకరణ కమిటీ, స్టేజి అలంకరణ కమిటీ, నగర అలంకరణ కమిటీ, వాలంటీర్ల కమిటీ, రిఫ్రెష్ మెంట్ కమిటీ, జనసమీకరణ కమిటీ, సభానిర్వహణ కమిటీ, ప్రింట్-ఎలక్ట్రానిక్-సోషల్ మీడియా సంబంధాల కమిటీ, సాంస్కృతిక కార్యక్రమాల కమిటీ, ఫొటో ప్రదర్శన కమిటీ, ప్రాంగణ పర్యవేక్షణ కమిటీ ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ ప్రతినిధుల సభకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. తెలుగు రాష్ట్రాలు, అండమాన్ నికోబార్ దీవుల నుంచి 15 వేల మంది ప్రతినిధులు సభలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాట్లపై ఎన్టీఆర్ భవన్ లో పార్టీ ముఖ్య నాయకులతో రాష్ట్ర పార్టీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజనానంతరం మొదటిసారి రెండు తెలుగు రాష్ట్రాల పార్టీ ప్రతినిధులు ఈ సభకు హాజరవుతున్నందున ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఏపీ నుంచి హాజరయ్యే పార్టీ నేతలకు స్వాగతం పలుకుతూ హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాలలో, అన్ని రోడ్లపై స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లను పార్టీ జెండాలు, తోరణాలతో పసుపు మయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర సమన్వయ కర్త కంభంపాటి రామమోహనరావు, జాతీయ అధికార ప్రతినిధులు నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర నాయకులు అశోక్ కుమార్ గౌడ్, అలీ మస్కతి, పి. సాయిబాబా, పర్లపల్లి రవీందర్, ఎ.వి. రమణ, షకీలా రెడ్డి, బుగిడి అనూప్, బండారి వెంకటేశ్, రాం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఇంటింటికి తెలుగుదేశం



షాబాద్ మండల కేంద్రంలో



పరకాల నియోజకవర్గం గీసుకొండ మండలంలో..



నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్ నగర్ డివిజన్ లో...



ఎల్లారెడ్డి నియోజకవర్గం లో



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో



ఖమ్మం నగరం 18 వ డివిజన్ లో



దుబ్బాక నియోజకవర్గంలో



తుంగతుర్తి నియోజకవర్గం లో



పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో

Chaitanyaratham Multimedia Digital Edition uploaded by Gurajala Malyadri on behalf of TELUGU DESAM PARTY. Phone: 9848032773